# అగ్రనేత

TELTEL/2015/66279

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి సంపుటి: 09 సంచిక :23 ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ తేది: ఆదివారం 10-03-2024 పేజీలు:4 వెల: 2.00


## బిజెపి ముఖ్యనేతలతో మాధవీలత భేటీ

హైదరాబాద్, హైదరాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి మాధవీలత సైదాబాద్‌లో పార్టీ ముఖ్యనేతలను కలిశారు. అండగా నిలిచి పార్టీ విజయానికి సహకరించాలని ఆమె కోరారు. భాగ్యనగర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, కార్పొరేటర్ కొత్తకాపు అరుణారవీందర్‌రెడ్డి, నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్‌చందర్జీలను నివాసాలకు వెళ్లి కలిశారు. డివిజన్ ముఖ్య నేతలను పిలిపించి మాట్లాడారు. ఈ సందర్భంగా మాధవీలతను సత్కరించారు. చాదర్‌ఘాట్: హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి మాధవిలతను కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీరెడ్డి, బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డితో కూడిన బృందం శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మోదీ గ్యారెంటీ పథకాలతో ప్రజల్లోకి ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించి మాధవిలత విజయం కోసం తమ వంతు కృషి చేస్తానని వెల్లడించారు.కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కొప్పుల దినేష్,నాయకులు తుమ్మలపల్లి రమే?షరెడ్డి, బొక్క మధుసూదన్‌రెడ్డి, మందడి సందీ?పరెడ్డి పాల్గొన్నారు.

# సెలా టన్నెల్ ను జాతికి అంకితమిచ్చిన ప్రధాని



ఈటానగర్: ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన ప్రదేశంలో నిర్మించిన డబుల్ లేన్ ఆల్ వెదర్ సెలా టన్నెల్‌ను ప్రధాని నరేంద్ర మోదీ అరుణాచల్‌ప్రదేశ్‌లోని ఈటానగర్ నుంచి వర్చువల్‌గా నేడు ప్రారంభించి జాతికి అంకితమిచ్చారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ%ొ% ఈశాన్య రాష్ట్రాల్లో మోదీ గ్యారంటీ ఫలితాలు కనిపిస్తున్నాయన్నారు. బీజేపీ ఘన విజయం సాధించనుందని దీంతో అర్థం అవుతోందని చెప్పారు.. తాను ఎన్నికల్లో విజయం కోసం పనిచేయనని, ప్రజల కోసమే పనిచేస్తానని అన్నారు..

70ఏళ్లలో చేయని అభివృద్ధిని పదేళ్లలో చేశా.

యూపీఏ ప్రభుత్వ పాలనలో అభివృద్ధి కుంటుపడిందని ధ్వజమెత్తారు.. నార్త్ ఈస్ట్ రాష్ట్రాల్లో రూ.55వేల కోట్ల పనులు ప్రారంభించడం ఆనందంగా ఉందని చెప్పారు.. 70ఏళ్ల యూపీఏ పాలనలో చేయని అభివృద్ధిని తాను పదేళ్లలోనే చేసి చూపించానని ప్రధాని అన్నారు అష్ట లక్ష్మీ పథకం ద్వారా ఈశాన్య రాష్ట్రాలను అభివృద్ధి చేయడమే తన లక్ష్యం అని స్పష్టం చేశారు..

పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేస్తా..

పర్యాటక రంగం విషయంలో దక్షిణాసియా, తూర్పు ఆసియా దేశాలతో ఈశాన్య రాష్ట్రాలకు ఎంతో దృఢమైన సంబంధాలున్నాయని అంటూ పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఇదే సమయంలో లోక్‌సభ ఎన్నికల్లో 400 స్థానాల్లో గెలుపు అనే అంశాన్ని కూడా మోదీ ఇక్కడ గుర్తుచేశారు.


ఏనుగుపై మోదీ సఫారీ ..

అంతకుముందు ప్రధాని మోదీ.. అసోంలోని కజిరంగా నేషనల్ పార్క్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఏనుగుపై సఫారీ చేశారు. నేషనల్ పార్క్‌లో తిరుగుతూ కాసేపు అక్కడే సమయం గడిపారు.

సెలా టన్నెల్ చరిత్ర

%ఇది 13వేల అడుగుల ఎత్తులో నిర్మించిన ప్రపంచంలోనే అతి పొడవైన రెండు లేన్ల సొరంగం.. దీని తయారీలో అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించారు. ఈ సొరంగం హిమపాతం వల్ల ప్రభావితం కాదు. ఈ ప్రాజెక్ట్ ఈ ప్రాంతంలో వేగవంతమైన, మరింత సమర్థవంతమైన రవాణా మార్గాలను అందించడమే కాకుండా దేశానికి వ్యూహాత్మక ప్రాముఖ్యతను కలిగి ఉన్న మార్గం ఇది%ొ% చైనాకు ఆనుకుని ఉన్న అరుణాచల్ ప్రదేశ్‌లోని ఈ సొరంగం సైనికులు తవాంగ్ సెక్టార్‌లోని ఫార్వర్డ్ ప్రాంతాలకు త్వరగా చేరుకోవడంలో గేమ్ ఛేంజర్‌గా మారనుంది. ఈ సొరంగం %బూజ%పై భారత సైన్యం సామర్థ్యాలను పెంచుతుంది. ఇది భారత సైన్యం, ఆయుధాల కదలికను సులభతరం చేస్తుంది. అంతే కాకుండా భద్రతతో పాటు ఈ ప్రాంతం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుంది. దాదాపు రూ.825 కోట్లతో దీన్ని నిర్మించారు.సెలా టన్నెల్ ప్రాజెక్ట్ రెండు సొరంగాలను కలిగి ఉంటుంది. మొదటి 980 మీటర్ల పొడవైన సొరంగం ఇది ఒకే ట్యూబ్ సొరంగం. రెండవ 1555 మీటర్ల పొడవైన సొరంగం ఇది ట్విన్ ట్యూబ్ టన్నెల్. ఇది 13000 అడుగుల కంటే ఎక్కువ ఎత్తులో నిర్మించిన ప్రపంచంలోనే అతి పొడవైన సొరంగాలలో ఒకటి. ఇది కొత్త ఆస్ట్రియన్ టన్నెలింగ్ పద్ధతిని ఉపయోగించి నిర్మించారు. ఈ టన్నెల్ చైనా సరిహద్దుకు కేవలం 10 కిలో మీటర్లు దూరంలో ఉండటమే విశేషం. ఈ టన్నెల్ అరుణాచల్ ప్రదేశ్‌లోని వెస్ట్ కమింగ్– తవాంగ్ జిల్లాలను కలుపుతుంది. భారత్‌ను చైనా భూభాగంతో విభజించే వాస్తవాధీన రేఖ(ఎల్‌ఏసీ)కి చేరుకోవడానికి ఈ సొరంగమే ఏకైక మార్గం.

# మెజార్టీ సీట్లు లక్ష్యంగా బిజెపి అడుగులు



హైదరాబాద్,మార్చి9: ఓ వైపు తెలంగాణలో 17కు 17 సీట్లు గెలవాలన్న లక్ష్యంతో ఉన్న బిజెపి అందుకు అనుగుణంగా అడుగులు వేస్తోంది. బలమైన అభ్యర్థులను చేర్చుకోవడం ద్వారా రంగంలోకి దిగుతోంది. ఈ క్రమంలో తాజాగా మహబూబాబాద్ నుంచి ప్రొఫెసర్ సీతారాం నాయక్ పోటీ దాదాపుగా ఖాయం అయినట్లే. అలాగే ఖమ్మం నుంచి కూడా జలగం ప్రసాద్ పేరు దాదాపు ఖరారు అయినట్లేనని అంటున్నారు. ఢిల్లీలో అత్యవసరంగా సమావేశం అవుతున్న బిజెపి కేంద్రకమిటీ తెలంగాణ రెండోజాబితాను ఖరారు చేస్తుందని తెలుస్తోంది. ఇందుకోసం బిజెపి అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి పిలుపు వచ్చింది. బహుశా ఆదివారం రెండో జాబితా ఖరారు కానుంది. పార్లమెంట్ ఎన్నికల తరుణంలో తెలంగాణ రాజకీయాల్లో వలసలు హాట్‌టాపిక్‌గా మారాయి. ప్రతిపక్ష బీఆర్‌ఎస్ నేతలకు బీజేపీ గాలం వేస్తోంది. ఇప్పటికే నాగర్ కర్నూల్ బీఆర్‌ఎస్ ఎంపీ రాములు, జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్‌ను తమ పార్టీలో బీజేపీ చేర్చుకుంది. లోక్‌సభ ఎన్నికల్లో బలపడేందుకు బీఆర్‌ఎస్‌లోని మరికొంతమంది కీలక నేతలను పార్టీలోకి బీజేపీ ఆహ్వానిస్తోంది. బీఆర్‌ఎస్‌ను బలహీనం చేయడం ద్వారా ఆ పార్టీ ఓట్లు తమవైపు మళ్లుతాయని కమలదళం ఆశిస్తోంది. బీఆర్‌ఎస్ బలహీనపడేలా చేసేందుకు ఆ పార్టీని నేతలను చేర్చుకుంటోంది. అందులో భాగంగా తాజాగా బీఆర్‌ఎస్ మాజీ ఎంపీ సీతారాం నాయక్‌ను చేర్చుకునేందుకు చర్చలు జరుపుతోంది. మహబూబాబాద్ బీఆర్‌ఎస్ మాజీ ఎంపీ సీతారాం నాయక్‌తో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి భేటీ అయ్యారు. హనుమకొండలోని సీతారాం నివాసానికి వెళ్లిన కిషన్ రెడ్డి.. ఆయనతో చర్చలు జరిపారు. బీజేపీలో చేరితే తగిన ప్రాధాన్యం ఇస్తామంటూ ఆయనను పార్టీలోకి ఆహ్వానించారు. దీనికి అనుగుణంగా సానుకూలా నిర్ణయం తీసుకుంటానంటూ కిషన్ రెడ్డికి సీతారాం నాయక్ చెప్పినట్లు తెలుస్తోంది. సీతారమ్ నాయక్ కూడా బిఆర్‌ఎస్ నాయకత్వంతో విముఖంగా ఉన్నారు. ఆయనను పార్టీ ఇప్పటి వరు దూరం పెడుతూ వచ్చింది. రాజ్యసభ, ఎమ్మెల్సీ ఆశ చూపినా నెరవేర్చలేదు. దీంతో ఆయన బిజెపిలో చేరి అదష్టాన్ని పరీక్షించుకోవాలని చూస్తున్నారు. ఇప్పటికే పలువురు బీఆర్‌ఎస్ ఎంపీలు బీజేపీలో చేరిన క్రమంలో.. సీతారాం నాయక్‌ను స్వయంగా కిషన్ రెడ్డి కలిసి పార్టీలోకి ఆహ్వానించడం చర్చనీయాంశంగా మారింది. సీతారాం నాయక్ పార్టీ మారే అవకాశముందనే ప్రచారం జరుగుతోంది. ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ నుంచి పెద్దల సభకు వెళ్లాలని సీతారాం నాయక్ భావించారు. కానీ మళ్లీ వద్దిరాజు రవిచంద్రకే కేసీఆర్ అవకాశం కల్పించారు. దీంతో గత కొంతకాలంగా బీఆర్‌ఎస్‌లో అసంతృప్తితో ఉన్న సీతారాం నాయక్.. ఆ పార్టీ కార్యక్రమాల్లో కూడా ఎక్కడా పాల్గొనడం లేదు. దీంతో వేరే పార్టీలోకి జంప్ అవుతారనే ప్రచారం జరుగుతున్న క్రమంలో కిషన్ రెడ్డితో భేటీ కావడం హాట్‌టాపిక్‌గా మారింది.సీతారాం నాయక్ 2014 ఎన్నికల్లో బీఆర్‌ఎస్ నుంచి మహబూబాబాద్ ఎంపీగా గెలిచారు. కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్‌పై 34, 992 ఓట్ల మెజార్టీతో గెలిచారు. ఆ ఎన్నికల్లో సీతారాం నాయక్‌కు 3.20,569 ఓట్లు రాగా.. కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన బలరాం నాయక్‌కు 2,85,577 ఓట్లు పోలయ్యారు. ఇక టీడీపీ నుంచి బరిలోకి దిగిన బానోతు మోహన్‌లాల్‌కు 2,15,904 ఓట్లు వచ్చాయి. అయితే 2019 లోక్‌సభ ఎన్నికల్లో మహబూబాబాద్ నుంచి మాలోత్ కవితకు బీఆర్‌ఎస్ సీటు కేటాయించగా.. ఆమె గెలుపొందింది. కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్‌పై 25,487 ఓట్ల మెజార్టీతో ఆమె విజయం సాధించారు. బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్న సమయంలో ఏదైనా నామినేటెడ్ పదవి కూడా సీతారాం నాయక్‌కు ఇవ్వలేదు. రాజ్యసభ సీటు కూటా కేటాయించకపోవడంతో అసంతృప్తితో ఉన్నారు. తాజాగా మరోమారు మాలోత్ కవితకు సీటు ఇచ్చారు. మహూబాబాద్ ఎంపీ అభ్యర్థి కోసం బీజేపీ కసరత్తు చేస్తోంది. సీతయ్య, హుస్సేన్ నాయక్ పేర్లను పరిశీలిస్తోంది. అయినా మరింత బలమైన నేత కోసం బీజేపీ వెతుకులాట మొదలుపెడుతుంది. అందులో భాగంగా సీతారాం నాయక్‌ను కిషన్ రెడ్డి సంప్రదించినట్లు తెలుస్తోంది. ఆయన పార్టీలో చేరితే టికెట్ కేటాయించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ క్రమంలో ఖమ్మం నుంచి మాజీ సిఎం జలగం వెంగళరావు తనయుడు, మాజీ ఎమ్మెల్యే జలగం ప్రసాదరావు కూడా బిజెపికి టచ్‌లో ఉన్నారు. మాజీ సిఎం కిరణ్ కుమార్ రెడ్డి ద్వారా ఆయన మంతనాలు జరిపినట్లు సమాచారం. ఆమన కూడా ఖమ్మంలో బలమైన అభ్యర్థి కాగలడని బిజెపి యోచిస్తోంది.

# భారత్ బాయ్‌కాట్ పిలుపుతో మాల్దీవులపై తీవ్ర ప్రభావం..

న్యూఢిల్లీ, భారత్–మాల్దీవుల మధ్య దౌత్యపరమైన (భారతదేశం – మాల్దీవుల వరుస) వివాదం కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా ఈ అంశంపై మాల్దీవుల మాజీ అధ్యక్షుడు మహమ్మద్ నషీద్ (మొహమ్మద్ నషీద్) ఆందోళన వ్యక్తం చేశారు. భారత్ ఇచ్చిన బాయ్ కాట్ పిలుపుతో మాల్దీవులు పర్యాటకంపై తీవ్ర ప్రభావం పడిందని అన్నారు. ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్న నషీద్ మీడియాతో మాట్లాడారు.'భారత్ బాయ్‌కాట్ (మాల్దీవులు బహిష్కరించు) మాల్దీవుల పర్యాటక రంగంపై తీవ్ర ప్రభావం పడింది. నేను చాలా ఆందోళన చెందాను. ఈ పరిస్థితి నెలకొన్నందుకు మాల్దీవుల ప్రజలను క్షమించండి. సెలవుల్లో మాల్దీవులకు రండి అని మేము భారతీయ ప్రజలను కోరుతున్నాము. మా ఆతిథ్యంలో ఎలాంటి మార్పూ ఉండదు. ఇరు దేశాల మధ్య సాధారణ పరిస్థితులు నెలకొనాలి. భారత పర్యటనలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కూడా కలిశాను. నేను ఆయన మద్దతుదారుడిని. ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నా' అని నషీద్ అన్నారు.భారత్ బాధ్యతాయుత దేశమని ఈ సందర్భంగా మహమ్మద్ నషీద్ ఎంతో ఉంది. మాల్దీవులతో భారత్‌కు చారిత్రక సంబంధాలు ఉన్నాయని గుర్తు చేశారు. ఇదే సందర్భంలో భారత్ సైనిక సిబ్బందిని వెనక్కి తీసుకున్న ప్రస్తుత అధ్యక్షుడు ముయిజ్జు తీసుకున్న నిర్ణయంపై కూడా ఆయన స్పందించారు. ఈ విషయంలో



ఇరు దేశాలు చర్చించాలని సూచించింది.మాల్దీవులు–చైనా మధ్య ఇటీవల కుదిరిన రక్షణ ఒప్పందంపై వివాదాస్పద.. ఇరు దేశాల మధ్య కుదిరిన అగ్రిమెంట్ రక్షణ ఒప్పందం కాదని, కేవలం పరికరాలు కొనుగోలు మాత్రమేనని తెలిపారు. 'ప్రధానంగా రబ్బర్ బుల్లెట్లు, టియర్ గ్యాస్ వంటి కొన్ని పరికరాలను ముయిజులు కొనుగోలు చేయాలనుకుంటున్నాను. అవి అవసరమని ప్రభుత్వం భావించడం చాలా దురదృష్టకరం' అని.

# సీఎం రేవంత్ పై అసదుద్దీన్ సంచలన వ్యాఖ్యలు!



హైదరాబాద్,తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం మొదలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజాంజకంగా పరిపాలిస్తోందనే ప్రశంసలు ఇంటాబయటా లభిస్తున్నాయి. రేవంత్ పై మొదట్లో పేదవి విరచినవారే ఆయన నిజమైన రాజకీయవేత్తగా, రాజనీతిజ్ఞుడిగా పరిణతి చూపిస్తున్నారు. ఇప్పుడు ఈ కోవలో ఏకంగా బీఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆప్త మిత్రుడు, ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అయిన అసదుద్దీన్ ఓవైసీ కూడా చేరారు. తాజాగా హైదరాబాద్ పాతబస్తీలో మెట్రో రైలు రెండో దశ విస్తరణ పనుల్లో సీఎం రేవంత్ రెడ్డితోపాటు అసదుద్దీన్ ఓవైసీ కూడా కొనసాగుతోంది. ఈ సందర్భంగా మాట్లాడిన హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ముఖ్యమంత్రి రేవంత్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌కు గుండెలాంటి పాతబస్తీకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి స్వాగతం చెబుతున్నానన్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించారని.. దీన్ని తాము స్వాగతిస్తున్నామని చెప్పారు. రేవంత్ ఐదేళ్లపాటు కొనసాగాలని.. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి తాము పూర్తిగా సహకరిస్తామని అసదుద్దీన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ సర్కారు కూలిపోతుందని బీఆర్‌ఎస్, బీజేపీ నేతలు ఇటీవల కాలంలో పదే పదే వ్యాఖ్యానిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఐదేళ్లు అధికారంలో ఉందని, రేవంత్ రెడ్డి ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉంటారని అసదుద్దీన్ ఒవైసీ స్వయంగా వ్యాఖ్యానించడం ఆసక్తికర పరిణామాలకు దారితీసింది. రేవంత్ మొండి ఘటమని.. పోరాడి అధికారం సాధించుకున్నారని అసదుద్దీన్ ఓవైసీ ప్రశంసల వర్షం కురిపించారు. తెలంగాణ అభివృద్ధిలో ఎంఐఎం భాగస్వామి అవుతుందని అసదుద్దీన్ అన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టేలా కొందరు ప్రయత్నిస్తున్నారని, దీన్నీ తిప్పికొట్టాల్సిన అవసరం ఉంది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా యాకుత్ పురాలో మూడు రోడ్ల విస్తరణ పనులు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పగానే రూ.200 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని కొనియాడారు. అలాగే మీరాలం నిర్మాణానికి నిధులు మంజూరు చేసేందుకు కూడా ముఖ్యమంత్రి సానుకూలత వ్యక్తం చేశారు. మూసీ నది అభివృద్ధిలోనూ తమవంతు సహకారం అందిస్తామని అసదుద్దీన్ ఓవైసీ స్పష్టం చేశారు. నాగోల్ నుంచి విమానాశ్రయం వరకు మెట్రో పనులు త్వరితగతిన పూర్తయితే ఎంతో మందికి ఉపయోగపడుతుందని అసదుద్దీన్ పేర్కొన్నారు. సార్వత్రిక అనంతరం ఎన్నికల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టారు.. ఇప్పటి వరకు ఆయన పరిపాలనను రాజకీయ విశ్లేషకులు కొనియాడారు. ఇప్పుడు కేసీఆర్‌కు అత్యంత ప్రియమైన రాజకీయ మిత్రుడు, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కూడా ముఖ్యమంత్రిని పొగిడేవారి జాబితాలో చేరారు. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎంఐఎం కాంగ్రెస్ పార్టీతో సన్నిహిత సంబంధాలు నెరిపాయి. వైఎస్సార్ కూడా అసదుద్దీన్‌కు అత్యంత ప్రాధాన్యత ఇచ్చేవారు. వైఎస్సార్ మరణం తర్వాత కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఎంఐఎం కాంగ్రెస్‌కు దూరంగా జరగడం ప్రారంభించారు. ఇక తెలంగాణ ఏర్పడ్డాక కేసీఆర్‌కు అసదుద్దీన్ ఓవైసీ అత్యంత ఆప్తుడిగా మారారు. తెలంగాణలో ముస్లిం ఓటుబ్యాంకుపై కన్నేసిన కేసీఆర్.. అసదుద్దీన్‌తో అత్యంత స్నేహ సంబంధాలను నెలకొల్పారు. ఎంఐఎం అడిగిందే తడవుగా ఏ పనికావాలన్నా చేసిపెట్టారు. కేసీఆర్ కోరిక మేరకు, ఆయన ప్రయోజనాలు కల్పించడానికే ఇటీవల జరిగిన పాత అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం బస్తీకే పరిమితమైంది. తెలంగాణ వ్యాప్తంగా పోటీ చేయలేదు. అలాంటిది ఇప్పుడు ఉన్నట్టుండి అసదుద్దీన్ ఓవైసీ.. రేవంత్ రెడ్డిపై ప్రశంసలు కురిపిస్తుండటం హాట్ టాపిక్‌గా మారింది.

# మెదక్ ఎంపిగా కెసిఆర్ పోటీ ఖాయమా ?



మెదక్,మార్చి9: ఓ వైపు లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ మెదక్‌పై మరోమారు అందరి దృష్టి పడింది. ఇక్కడి నుంచి కెసిఆర్ పోటీ చేస్తారని ప్రచారం జరగడం, ఈ సీటును బిఆర్‌ఎస్ ఎవ్వరికీ కేటాయించకపోవడంతో... అనుమానాలు బలపడుతున్నాయి. ఒకవేళ కెసిఆర్ పోటీకి దిగితే తగిన అభ్యర్థిని రంగంలోకి దింపాలని కాంగ్రెస్, బిజెపలు ఆలోచిస్తున్నాయి. అందుకే ఈ పార్లమెంట్ పరిధిలో ఇరుపార్టీల నేతలు సైలెంట్ అయ్యారు. గతంలో కొంత హడవుడి చేసిన నాయకులు ఇప్పుడు ఉలుకు, పలుకు లేకుండా చాలా సైలెంట్‌గా ఉంటుడడంతో కెసిఆర్ పోటీ ఖాయమన్న సంకేతాలు వస్తున్నాయి. అదే జరిగితే..ఎవరు అభ్యర్థి అన్నది ఆలోచనలో ఉన్నారు. బిజెపిలో అయితే రఘునందన్ రావును రంగంలోకి దింపుతుందని ప్రచారం సాగుతోంది. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో టెన్షన్ పెరిగిపోతుందని అంటున్నారు. అందుకే మెదక్ పార్లమెంట్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ఆచితూచి అడుగులు వేస్తోంది. ఇక్కడ ముందే అభ్యర్థిని ప్రకటించకుండా గోప్యతను పాటిస్తోంది.

రాష్ట్రం ఏర్పాటు అయ్యాక 10 సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ అధికారం దక్కించుకుంది. ఎంపీ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ మిగతా పార్టీల నేతలు మెదక్ పార్లమెంట్ పరిధిలో ఎదో ఒక కార్యక్రమం చేస్తూ, నిత్యం జనాల్లో ఉండే ప్రయత్నాలు చేస్తుంటే, ఇక్కడి కాంగ్రెస్ నేతలు మాత్రం ఎంపీ ఎన్నికలే కాదా చూద్దాంలే అని అంటున్నారు.

కెసిఆర్ రంగంలో ఉంటే కాంగ్రెస్ అభ్యర్థి ఎవరన్నది ఇప్పుడు లోక్ సభ నియోజకవర్గం పరిధిలో పెద్ద చర్చనీయాంశంగా మారింది. మెదక్ ఎంపీ టికెట్ కావాలని సీనియర్ నేతలు జగ్గారెడ్డి, మైనంపల్లి హన్మంతరావు లాంటి నేతలు ప్రయత్నాలు చేస్తున్నారన్న ప్రచారం జరిగింది. ఈ నేతలు కూడా మొన్నటి వరకు ఎదో ఒక పేరుతో మెదక్ పార్లమెంట్ పరిధిలోకి వెళ్లడం, మీడియాలో ఉండడం లాంటివి చేశారు. కానీ సడన్‌గా ఏమైందో తెలియదు కానీ, అందరూ సైలెంట్ అయ్యారు. మైనంపల్లి హన్మంతరావు గతంలో కొంత హంగామా చేసినా, ఇప్పుడు అది కూడా లేదు. ఆయన మల్కాజిగిరి ఎంపి సీటు కోసం ప్రయత్నాల్లో ఉన్నాడని అంటున్నారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి మెరుగ్గానే ఉంది. మొన్న జరిగిన శాసనసభ ఎన్నికల్లో కూడా మెదక్ పార్లమెంట్ పరిధిలో మొత్తం ఏడు అసెంబ్లీ స్థానాలు ఉండగా, అందులో కాంగ్రెస్ పార్టీ కేవలం ఒక్క సీట్ మాత్రమే గల్చుకుంది. కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఇక్కడ ఉన్న కార్యకర్తలు నూతనోత్సాహంతో పనిచేయాలని తహతహలాడుతున్నారు. ఇతర పార్టీల నేతలు జిల్లాలోనే ఉంటూ.. కార్యకర్తలకు పలు సూచనలు చేస్తూ, నిత్యం జనాల్లో ఉంటుంటే, కాంగ్రెస్ నేతలు మాత్రం వారి కార్యకర్తలకు కూడా సరిగ్గా అందుబాటులోకి రావడం లేదట. అయితే అభ్యర్థిని ప్రకటిస్తే జోరు పెరిగే అవకాశం ఉంది.కెసిఆర్ రంగంలో ఉంటే బలమైన అభ్యర్థి ఎవరు అవుతారన్న చర్చ ఇప్పుడు ప్రధానంగా మారింది.

# ఓనమాలు మాత్రమే నేర్చుకుంటే ఇక తెలుగు అంతమే



కాకినాడ : ఓనమాలు మాత్రమే నేర్చుకొంటే.. తెలుగు ఆనవాళ్లు ఉండవు అని హెచ్చరించారు భారత మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు.. వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా 30వ వార్షికోత్సవం సందర్భంగా.. తూర్పుగోదావరి జిల్లా రచయితల సంఘం సంయుక్తంగా కాకినాడలో ఈ రోజు, రేపు రెండు రోజులపాటు అఖిల భారత తెలుగు సాహితీ సదస్సు నిర్వహిస్తున్నారు.. కాకినాడ దంటు కళాక్షేత్రంలో జరుగుతోన్న ఈ సదస్సును నేడు ఆయన ప్రారంభించారు.. ఈ సందర్భంగా వెంకయ్య మాట్లాడుతూ, తెలుగు భాషలో వస్తున్న మార్పులపై ఆందోళన వ్యక్తం చేశారు.కొందరు భాష చాలా ఎబ్బెట్టుగా, వెటకారంగా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. ప్రభుత్వాలు దురదృవశాత్తు

## సంపాదకీయం

ఆదివారం 10-03-2024

## చూపు మారితేనే మహిళా వికాసం

నేడు ప్రపంచ మహిళా దినోత్సవం. విజ్ఞులైన పాఠక మహాశయులందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. ఏటా మార్చి 8వ తేదీని ప్రపంచ మహిళా దినోత్సవంగా వేడుక చేసుకుంటున్నాం. ఇది మహిళా దినోత్సవమే అయినా మహిళలకు మాత్రమే సంబంధించిన విషయం కాదు, సమాజం మొత్తానికి సంబంధించిన విషయం. మహిళ అంటే గౌరవం, అభిమానం ఉన్నవారందరూ జరుపుకొనే పండుగ. అంటే ఉపన్యాసాలు చెప్పి ముగించటం కాదు, మహిళలు సాధించిన విజయాలను సగర్వంగా చాటిచెప్తూ, వారి అవసరాలను అర్థం చేసుకోవటానికి, వారికి ఉన్న సమస్యలను తీర్చటానికి, వారి అభ్యున్నతికి పాటుపడటానికి సభ్య సమాజం, ప్రభుత్వాలు తీసుకోవలసిన చర్యల పట్ల అందరిలో అవగాహన కల్పించటం ఈ ఉత్సవ ముఖ్య ఉద్దేశం. ఇది ఒక రిచ్యువల్‌గా జరుపుకొనే వేడుక కాదు. మహిళల ఆశలు, ఆశయాలు, ఆకాంక్షలు అవసరాల పట్ల సహృదయమైన అవగాహనను సమాజంలో పెంపొందించేందుకు ఈ వేడుక ఒక వేదిక కావాలి. మహిళల సమస్యలు మగవారికి అంత సులభంగా అర్థం కావు. వారి సమస్యలను సానుకూలంగా అర్థం చేసుకోవటానికి ఒక మంచి వాతావరణం ఏర్పడాలి. ఏ సమాజం, ఏ సంస్కృతి ఏ జాతి స్త్రీకి సమున్నత స్థానం కల్పిస్తుందో ఆ సమాజం, ఆ సంస్కృతి ఆ జాతి అభివృద్ధి పథంలో ముందుంటుంది. ఏ సమాజం, ఏ సంస్కృతి ఏ జాతి అయితే ఈ విషయంలో వెనుకడుగు వేస్తుందో ఆ జాతి అభివృద్ధిని సాధించలేక ప్రగతిపథంలో వెనుకబడే ఉంటుంది. పాశ్చాత్య దేశాలు నేడు ఒళ్లు గగుర్పొడిచే ప్రగతిని సాధించాయంటే దానికి కారణం వారు జీవన ప్రవంతిలో అన్నిరంగాల్లో స్త్రీకి ఇచ్చిన సమున్నత స్థానమే అనటంలో ఎటువంటి సందేహం లేదు. ఏ దేశంలోనైనా జనాభాలో సగభాగమైన స్త్రీలు వారిలోని ఉత్పాదక శక్తిని వినియోగించే అవకాశం ఉంటేనే కదా సమాజం అన్నిరంగాల్లో సర్వతోముఖాభివృద్ధిని సాధించి ముందుకువెళ్తుంది. అలాంటి వాతావరణం కలగచేయవలసిన బాధ్యత సమాజం మీద ప్రభుత్వాల మీద ఉంటుంది. ఆ బాధ్యతను ఏడాదికి ఒకసారైనా గుర్తుచేసుకోవటం సముచితం. ఈ విషయంలో మనం ఆలస్యంగా మేలుకున్నాం. సమాజంలో స్త్రీ వివక్షకు గురైందన్న విషయంలో ఎవరికీ సందేహం ఉండనవసరం లేదు. నేడు స్త్రీ అన్నిరంగాల్లో పురుషులకన్నా మిన్నగా రాణిస్తున్నప్పటికీ స్త్రీ పట్ల చులకనభావం నుంచి సమాజం బయటపడలేదని చెప్పాలి. మార్పు రావాలంటే వాస్తవాన్ని ఒప్పుకోవాలి. స్త్రీని జెండర్ కోణంలో కాకుండా ఒక మనిషిగా చూడటం సమాజం నేర్చుకోవాలి. స్త్రీ రూపాన్ని కాకుండా స్వరూపాన్ని చూసే దిశగా సమాజం పయనించాలి. అందంగా ఉంటే అదే పనిగా చూడాలా? అందంగా లేకపోతే పెదవి విరవాలా? పిల్లలకు పాఠశాల దశ నుంచే స్త్రీ పట్ల చైతన్యవంతమైన దృక్పథం అలవడేలా అడుగులు వేయాలి. పాఠ్య పుస్తకాల్లో కూడా స్త్రీ సంబంధిత అంశాలను చేర్చాలి. చిన్నారుల మనసులను పసితనం నుంచే స్ఫూర్తిదాయకంగా మార్చాలి. అప్పుడే లైంగిక వేధింపులకు అడ్డుకట్ట పడుతుంది. కానీ, ఇది ఒక్క రోజులో అయ్యే పని కాదు. దృక్పథంలో మార్పు అనేది నిరంతరం జరగాల్సిన ప్రక్రియ. స్త్రీల మీద జరిగే దాడుల విషయంలో సత్వర న్యాయం జరగాలి. ఆధునిక స్త్రీ అన్నిరంగాల్లో పురుషుల కన్నా మించి రాణిస్తుందనటంలో సందేహం లేదు. ఉదాహరణకు ఒకే సంస్థలో ఉద్యోగం చేసే ఒక మగవాడు, ఒక మహిళను తీసుకుందాం. మగవాడు ఇంటి దగ్గరి నుంచి వచ్చింది మొదలు ఇంటికి వెళ్లేవరకూ తన పని తాను చేసుకుంటూ వెళ్తాడనుకుందాం. అది నిజమే కదా. అయితే స్త్రీ తన విధులు పురుషులతో సమానంగా నిర్వర్తించటంతోపాటుగా, ఇంటిని గురించి ఆలోచిస్తుంటుందన్న విషయాన్ని కాదనగలమా? పసి పిల్లలుంటే, వాళ్లు ఎలా ఉన్నారోనని, బడికిపోయే పిల్లలుంటే వాళ్లు బడి నుంచి వచ్చాక తిన్నారో లేదోనని ఆలోచిస్తుంది స్త్రీ. పిల్లలున్న పురుషుడికి ఈ ఆలోచనలు ఉండవు. ఎందుకని? పురుషుడికి బాధ్యత లేదు అని కాదు ఇక్కడ వాదన. ఇంటి వ్యవహారం అంతా స్త్రీ చూసుకుంటుందని భరోసా! ఈ పరిస్థితిలో ఎవరు ఎక్కువ పని చేస్తున్నట్టు? స్త్రీ ప్రకృతిపరంగా తనకుండే ఇబ్బందులను అధిగమించి పనిచేయాలి. పురుషులకు ప్రకృతిపరమైన ఇబ్బందులేమీ లేవు. స్త్రీలు పని ప్రదేశంలో ఇంటిని గురించి ఆలోచించేది పనికిందికి రాదనే వితండవాదులూ ఉన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అనే కదా అంటారు. మరి పని ప్రదేశంలో ఉండి అక్కడ బాధ్యతలను పురుషులతో సమానంగా నిర్వర్తిస్తూ కూడా రేపటి పౌరులను, అంటే తన పిల్లలను, గురించి ఆలోచించటమంటే అది సమాజ సేవ కాదా? అది దేశ సేవ కిందికి రాదా? ఆ పిల్లలే కదా రేపు డాక్టర్లు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలయ్యేది? చంద్రయాన్ విజయవంతమైనప్పుడు మన ప్రధాని శ్రీహరికోట వెళ్లి అక్కడి శాస్త్రవేత్తల బృందాన్ని అభినందించినప్పుడు ఆ బృందంలో ఎంతోమంది మహిళా శాస్త్రవేత్తలను మనమందరం చూశాం. వాళ్లు కూడా వారి విధులను సక్రమంగా నిర్వర్తిస్తూనే ఇంట్లో పసి పిల్లలు ఎట్లా ఉన్నారోనని ఆందోళన చెందిన సందర్భాలు సమాజానికి కనిపించవా? ఇంటిని చూసుకుంటూనే శాస్త్రవేత్తలుగా వారి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించటం గొప్ప విషయం కాదా? ఒక్క ఇస్రోలోనే కాదు, ఏ పని ప్రదేశంలోనైనా ఇదే జరుగుతుంది. దీనికి వెల కట్టగలమా? మహిళల సమస్యలను పురుషులు కొంతవరకే అర్థం చేసుకోగలరు. ప్రకృతిపరంగా స్త్రీకి ఉన్న సమస్యలు స్త్రీలకు మాత్రమే అర్థమవుతాయి. మరి ఆ సమస్యల పరిష్కారానికి చేసే విధాన రూపకల్పన ప్రక్రియలో స్త్రీలకు స్థానం ఉండాలా లేదా? దీన్నే ప్రజా జీవితంలో స్త్రీకి సమున్నత ప్రాతినిధ్యం ఇవ్వటం అంటారు రాజకీయ భాషలో. అంటే పరిపాలనకు రూపకల్పన చేసే చట్టసభల్లో స్త్రీలకు జనాభాలో వారి నిష్పత్తికి తగిన ప్రాతినిధ్యం లేదు. చట్టసభల్లో మహిళలకు సముచిత ప్రాతినిధ్యం కావాలని ఎన్నో ఏండ్ల నుంచి గొంతెత్తి ఘోషిస్తుంది మహిళా లోకం. నేటికి పాలకులు కరుణించి ఐదేండ్ల తర్వాత మూడోవంతు ప్రాతినిధ్యం కల్పిస్తాం అని సెలవిచ్చారు. కానీ ఐదేండ్లు ఎందుకు ఆగాలనే దానికి ఎవరివద్దా సమాధానం లేదు. ఈ మధ్యకాలంలో పరిపాలనా వ్యవస్థలో ఒక హర్షించదగిన మార్పు చూస్తున్నాం. అదేమంటే ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ఎక్కువగా స్త్రీల పేరు మీద ఇస్తున్నారు. ఇదొక శుభ పరిణామంగానే చూడాలి. డ్వాక్రా ఉద్యమం కారణంగా బ్యాంకులు మహిళా స్వయం సహాయక సంఘాలకు పూచీకత్తులేని రుణాలను విరివిగా ఇస్తున్నాయి. నేడు స్త్రీలు ఆత్మ విశ్వాసంతో బ్యాంకు మెట్లు ఎక్కుతున్నారు. బ్యాంకు అధికారులతో ధైర్యంగా మాట్లాడగలుగుతున్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో వడ్డీ వ్యాపారం గణనీయంగా తగ్గిపోయింది. స్త్రీ మోహంలో చిరునవ్వు ఉంటే తన ఇంట్లో సంతోషం ఉన్నట్టు. స్త్రీ ఆరోగ్యంగా ఉంటే తన ఇల్లు ఆరోగ్యంగా ఉన్నట్టు. స్త్రీ చేతిలో ధనం ఉంటే ఆ ఇంట్లో ధనం ఉన్నట్టు. స్త్రీ చేతిలో ఉండేది ఏదైనా కుటుంబంలోని ప్రతి మనిషికీ అందుతుందనటంలో ఎటువంటి సందేహం లేదు. మధ్య తరగతి ఇండ్లలో చాకిరిచేసే స్త్రీకి ఆ ఇళ్లవారు తినమని ఏమైనా ఇస్తే ముందు పిల్లలకు, ఆ తర్వాత పెనిమిటికి పెట్టగా మిగిలితేనే తాను నోట్లో వేసుకుంటుంది గాని, తానే ముందు తినదు, ఆమె ఎంత ఆకలి మీద ఉన్నప్పటికీ! అది స్త్రీకి సహజంగా అబ్బే త్యాగనిరతి. అంతటి

# చంద్రబాబు బిసి వ్యతిరేక భావజాలం...



శ్రీకాకుళం, బీసీల వ్యతిరేక భావజాలం ఉన్న వ్యక్తి చంద్రబాబు అని మంత్రి ధర్మాన ప్రసాదరావు మండిపడ్డారు. బీసీలకు రాజ్యాధికారం ఇవ్వకుండా.. జయహో బీసీ ఎలా అవుతుంది బాబూ అంటూ ధర్మాన ప్రశ్నించారు. బాబు మాటలతో సామాజిక న్యాయం జరగదు.. సీఎం జగన్‌లా చేతల్లో చూపిస్తేనే సాధ్యమవుతుందన్నారు. శ్రీకాకుళం టౌన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి ధర్మాన మాట్లాడుతూ.. ఈ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం చేసింది సామాజిక న్యాయం కాదు. ఆయన ఎన్నికల కోసం మాయ మాటలు చెప్పడం, మభ్యపెట్టేటువంటి హామీలు ఓటర్లకు ఇస్తారే తప్ప స్వతహాగా బ్యాక్ వర్డ్ క్లాస్ వాళ్లు సామాజికంగా ఎదగాలన్న ఆలోచన బాబుకు లేదన్నారు బిసిలకు అవసరం అయిన రాజ్యాధికారం ఇవ్వాలన్న ఆలోచన ఏనాడూ చేయలేదన్నారు. ఇకముందు చేయరని అటువంటి దాఖలాలు కూడా లేవని మంత్రి అన్నారు. పద్నాలుగేళ్లు ముఖ్యమంత్రిగానే ఉన్న బాబు ఇన్నాళ్లు ఎందుకు ఆలోచన చేయలేదన్నారు. నలభై సంవత్సరాలు రాజకీయాలలో అనుభవం ఉన్నవారు. ఆయన భావజాలం మీరు చూస్తే ఏనాడూ అతడు బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం ఇవ్వడానికి ఇష్టపడలేదు. ఈ దేశంలో రాజ్యసభకు ఇప్పటిదాకా ఒక్కరిని కూడా బ్యాక్ వర్డ్ క్లాసెస్‌కు చెందిన వారిని చంద్రబాబు పంపించలేదంటేనే.. ఆయన రాజకీయ అధికారం బీసీలకు ఇస్తారంటే ఎవ్వరయినా నమ్ముతారా అని ప్రశ్నిస్తుంచారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వచ్చాక రాజ్యసభకు నలుగురు బ్యాక్ వర్డ్ క్లాసెస్‌కు చెందిన వారిని పంపించారని అన్నారు. ఐదు సంవత్సరాలలోనే ఐదుగురు బ్యాక్ వర్డ్ క్లాసెస్ కు చెందిన వారిని పెద్దల సభకు పంపించారు. ఏనాడయినా మీరు ఈ విధంగా రాజకీయ అధికారం ఇవ్వడానికి ఇష్టపడలేదంటేనే మీ ప్రేమ ఏపాటిదో ప్రజలకు తెలుసని అన్నారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న ఎవ్వరైనా అత్యున్నత న్యాయస్థానానికి బ్యాక్ వర్డ్ క్లాస్ వారు జడ్జీలుగా పనికిరారు అని ఉత్తరం రాస్తారా? అంటే కరడుగట్టినటువంటి బ్యాక్ వర్డ్ క్లాస్ వ్యతిరేక భావాలు మీలో నాటుకుని ఉన్నాయి కనుక, అలాంటి పొజిషన్లలోకి బ్యాక్ వర్డ్ క్లాసెస్ వారు రాకూడదు అనే భావజాలం కలిగి ఉన్నారు మీరు అంటూ విమర్శలు చేశారు. బిసిలకు రాజ్యాధికారం ఇవ్వకుండా జయహో బీసీ ఎలా అవుతుంది? సామాజిక న్యాయం రావాలంటే ఆర్థికమైనటువంటి వెసులుబాటు కల్పించే కార్యక్రమాలు చేయాలి. దానికంటే ముందు రాజ్యాధికారం ఇవ్వాలి. ఇస్తే ఆటోమెటిక్ గా సామాజిక న్యాయం సాధ్యం అవుతుంది. బ్యాక్ వర్డ్ క్లాసెస్‌కు సామాజిక న్యాయం కదా ఇవ్వాల్సింది. ఈ విషయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకీ, తెలుగు దేశం పార్టీకీ ఒక డిబెట్ కనుక మీరు పెడితే,డిబెట్‌కు మీరు వస్తామన్నా, మీ తాలుకా వ్యక్తులు ఎవ్వరు వస్తామన్నా నాకేం అభ్యంతరం లేదు. నేను మాట్లాడేందుకు సిద్ధం అంటూ మంత్రి సవాల్ చేశారు. ఈ ఐదు సంవత్సరాలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ బద్ధంగా బీసీల ఎదుగుదలకు అటు రాజ్యాధికారం ఇచ్చి, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని కలిగించి, సామాజిక న్యాయం అందించినటువంటి పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని నేను రుజువు చేస్తాను. ఎన్నికలు వచ్చినప్పుడు ఏదో మాటలు చెప్పడం కాదు. చిత్తశుద్ధితో పనిచేయాలి. ఎన్నికలు వచ్చినప్పుడు జయహో బీసీ, ఎన్నికలు అయిపోయాక అసలు ఆ ఊసే ఉండదన్న రీతిలో మీ పాలసీ ఉంటుందని అన్నారు. ఇలాంటి జయహో బీసీ సభలు ఇంతకుముందు చాలా సార్లు నిర్వహించిన దాఖలాలు ఉన్నాయి. మా పార్టీలో లోక్‌సభలో ఆరుగురు పార్లమెంట్ సభ్యులు బీసీలు ఉన్నారు, నలుగురు రాజ్యసభ మెంబర్లు ఉన్నారు. బీసీలకు చెందిన వారే వారంతా. చూస్కోండి. ఎప్పుడయినా మీరు ఆ విధంగా పార్లమెంట్‌కు సంబంధించి ఎగువ సభకు కానీ దిగువ సభకు కానీ ఆ విధంగా పంపగలిగారా ? అని ప్రశ్నిస్తుంచారు.. నిజంగా మీరెప్పుడయినా బీసీ సంక్షేమం కోసం పాటుపడ్డారా? పాల వ్యాపారం చేసుకునే వారుంటే వారికొక డొక్కు సైకిల్ ఇవ్వడం, ఇస్త్రీ పెట్టె ఇవ్వడం.. వాటిపై మీ బొమ్మలు వేసుకోవడం..ఇవా బీసీల సామాజిక స్థితిగతులు మారడానికి సహకరిస్తాయా.. ఇవి కాదు కదా ఇవి చేస్తూనే రాజ్యాధికారం ఇవ్వాలని అన్నారు. ఆర్థికంగా వారిందరికీ చేయూత ఇవ్వగలగాలి. డైరెక్ట్ బ్యాంక్ ట్రాన్స్ఫర్ (డీబీటీ) ద్వారా బ్యాక్ వర్డ్ క్లాసెస్ కు ఇచ్చిన డబ్బెంతో తెలుసా . లక్షా 22 వేల కోట్ల రూపాయలు అందించాం. ఇంత మొత్తాన్ని బ్యాక్ వర్డ్ క్లాసెస్ అకౌంట్లలోకి చేరవేశాం. ఇందుకుగాను మీలా ఏ ఒక్కరు కూడా ఒక్క నయాపైసా లంచం అని, కమీషన్ అని,మధ్యవర్తి అని లేకుండా చేశాం అని ఈ సందర్భంగా మంత్రి ధర్మాన గుర్తు చేశారు. వారికి ఆర్థిక స్వాతంత్ర్యం కావాలి. రాజకీయ స్వాతంత్ర్యం కావాలి. సమాజంలో వారి స్థితి పెరిగేందుకు ఏమయినా అవకాశం ఉంటే అందుకు తగ్గ పనులు చేయగలగాలి. నాయీ బ్రాహ్మణులను తీసుకోండి. వారి ఆర్థిక స్తోమత పెరిగేందుకు డైరెక్ట్ బ్యాంక్ ట్రాన్స్ఫర్ ద్వారా వారికి సహకారం అందించాం. వారికి ఒక క్షౌరశాల ఉంటే డైరెక్టుగా డబ్బులు పడే విధంగా ఏర్పాటు చేశాం. ఏడాదికి పదివేలు రూపాయలు అందించాం. వారి విద్యుత్ బిల్లులను కొంత తగ్గించి,ఊరట ఇచ్చాం. చేస్తున్న వృత్తికి సంబంధించి ఛార్జీలు పెంపు చేసేందుకు అనుమతి ఇచ్చాం. వృత్తిని ఎవ్వరైనా అగౌరవ పరిస్తే అట్రాసిటీ కేసులు నమోదు చేసేందుకు వీలుగా చట్టాన్ని సవరించాం. మీ మాటలను ఎవ్వరూ నమ్మే విధంగా ప్రజలు లేరని ధర్మాన అన్నారు. ఈ రాష్ట్రం మరో శ్రీలంక అవుతుందని.. వెనుజులా అవుతుందని... దివాలా తీసేస్తుంది రాష్ట్రం అని చెప్పారు. కానీ భారత ప్రభుత్వం ప్రకటించిన సూచీలు మీరు చూస్తే జీడీపీ బ్రహ్మాండంగా మీ టీడీపీ ప్రభుత్వం కన్నా ఎక్కువ వృద్ధి మా ప్రభుత్వంలో నమోదు చేసిందని అన్నారు. మీ తత్వానికి మీ సిద్ధాంతానికి మా పార్టీ సిద్ధాంతానికి జగన్ మోహన్ రెడ్డి సిద్ధాంతానికి ఎక్కడా పొంతనా లేదు. జగన్ పాలన రాజ్యాంగం చెప్పినటువంటి నిబద్ధత కలిగిన పాలన.ప్రం

# బిజెపిలో రెడ్లదే పెత్తనం! బండ చాకిరిలోనే బిసి నేతలు

హైదరాబాద్,జిల్లా అధ్యక్షుల ఎంపికలో బిసిలకు మొండి చేయి, బిసి అధ్యక్షులను పక్కన పెట్టి రెడ్లకు అవకాశం, పార్లమెంట్ కన్వీనర్ రెడ్డినే పార్లమెంట్ ఇంచార్జీ రెడ్డినేజితేందర్ రెడ్డికి, శాంతికుమార్‌కు కనీస సమాచారం ఇవ్వని రాష్ట్ర అధిష్టానం, చక్రం తిప్పిన డికె అరుణ, జిల్లా సీనియర్ నేతల అభిప్రాయాలను కూడా పరిగణలోకి తీసుకోని అధిష్టానం, అసంతృప్తిలో ఇద్దరు నేతలు ? మహబూబ్ నగర్ బ్యూరో: పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ భార తీయ జనతాపార్టీలో రాజకీయ సమీకరణలు వేగంగా మారుతున్నాయి. జిల్లా పార్టీలో సీనియర్ నేతలుగా కొనసాగుతున్న వారి అభిప్రా యాలను కూడా పరిగణలోకి తీసుకోకుండా బిజెపి అధిష్టానం ఒంటెద్దు పోకడ పోవడం స రైంది కాదన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాలకు రెడ్లను ప్రకటించడంపై బిసిలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మహబూబ్ నగర్, నారాయణపేట ల కు గతంలో బిసిలు అధ్యక్షులు ఉండగా వారికి మార్చి రెడ్లకు అవకాశం కల్పించడం బిజెపిలో రాజకీయంగా రచ్చరేగుతోంది. బిజెపిలో బిసిలకు న్యాయం జరగదన్న అక్షర సత్యాన్ని నిజాం చేశారని బిసి నేతలు ఆరోపణలు గుప్పిస్తున్నారు. పేరుకే బిసిలని చెప్పి పదవులన్నీ రెడ్లకు కేటాయించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మార్పులు వెనుక డికె అరుణ మ ర్కు రాజకీయం కనిపిస్తోందన్న చర్చ పార్టీలో జరుగుతోంది. పార్లమెంట్ ఎన్నికల పోటీలో బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ, మాజీ ఎంపి ఎపి జితేందర్ రెడ్డి, బిసి నేతగా రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్‌లు ప్రశ్నిస్తున్న విషయం తెలిసిందే. అయితే జిల్లా అధ్యక్షుల మార్పుల విషయంలో మాజీ ఎంపీ జి తేందర్ రెడ్డి కానీ, రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్‌లకు కానీ కనీసం సమాచారం ఇవ్వకుండా అధిష్టానం నిర్ణయం తీసుకోవడంపై జిల్లా బిజెపిలో అసంతృప్తి వ్యక్తం అవుతోంది. ఎపి జితేందర్ రెడ్డి రెండు సార్లు ఎంపీగానూ, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడిగా పని చేసిన అనుభవం ఉంది, జిల్లాలో సీనియర్ పొలిటీషియన్ యన్‌గా ఉన్నారు.

రంగారెడ్డిలో బీజేపీ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం

అలాగే రాష్ట్ర కోశాధికారి బిసి నేతగా శాంతికుమార్ కొనసాగుతున్నారు. ఈయన ఉన్నత ఉద్యోగాన్ని వదిలి 14 సంవత్సరాల ఏటనే ఆర్ఎస్ఎస్ భావాలు క ల్గిన నేత. జిల్లా బిజెపి కష్టకాలంలో ఉన్నసమయంలో పార్టీని నడిపించిన నేత. అయితే వీ రిద్దరి సూచనలను కానీ సలహాలు కానీ తీసు కోకుండా అధిష్టానం నిర్ణయం తీసుకోవడంపై బీసీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బిసి నినాదంతో ముందుకు పోతున్న బిజెపి పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బిసిలకు అవకాశం కల్పించకుండా రెడ్లను అధ్యక్షులు చేయడమేమిటని నిలదీస్తున్నారు.

డికె మార్క్, అందరూ రెడ్లే:

పార్లమెంట్‌లో పోటీ చేయడానికి సిద్దముంద స్తుగానే తన టీంను డికె అరుణ చేసుకుంటోందని జిల్లా బిజెపిలోని బిసి నేతలు చెబుతున్నారు. ఇప్పటికే తన అనుచరులుగా ఉన్న డోకూరు పవన్ కుమార్ రెడ్డికి పాలమూరు పార్లమెంట్ కన్వీనర్ పోస్టు ఇప్పించింది. అలాగే పాలమూరు పార్లమెంట్ ఇంచార్జీగా జనగామకు చెందిన కెవిఎల్ఎన్‌రెడ్డి ఉన్నారు. అయితే నారాయణపేట అధ్యక్షునిగా బీసీ సామాజిక వర్గానికి చెందినపవుటాకుల శ్రీనివాస్‌ను పక్కన పెట్టి తాజాగా మఖ్తల్ నియోజకవర్గానికి చెందిన జలంధర్ రెడ్డికి అవకాశం కల్పించారు. అ లాగే మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షునిగా బిసి సామాజిక వర్గానికి చెందిన వీర బ్రహ్మాచారి ఉండగా, ఆయన స్థానంలో తాజాగా జిల్లా కార్యదర్శిగా ఉన్న శ్రీనివాస్ రెడ్డిని అధ్యక్షుడిగా ఎంపిక చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా ఆసుపత్రిని వీరన్నపేటకు చెందిన ఆంజనేయులు బిసి సామాజిక వర్గానికి చెందిన నేత. ఆయన పలుసార్లు కౌన్సిలర్లుగా గెలిచారు. అయినప్పటికీ ఆయనకు అధ్యక్ష పదవి దక్కలేదు. ఇలా మొత్తం అన్ని ముఖ్యమైన పోస్టుల్లో రెడ్డి సామాజిక వర్గం



ఉండటంతో,బిసిలకు సామాజిక న్యాయం పార్టీలో అందని ద్రాక్షలానే మారింది. డికె అరుణ తనకే టికెట్ వస్తుందనే నమ్మకంతో తన టీంను సిద్దం చేసుకుంది. అయితే పార్లమెంట్ పరిధిలో 70 శా తం ఉన్న బిసిలకు ఏ పోస్టుల్లో అవకాశం కల్పించక పోవడంపై వచ్చే ఎన్నికల్లో బిసిల నుంచి ప్రభావం పడే అవకాశం ఉందని. డికె అరుణ ప్రాతినిధ్యం వహించిన గద్వాల నియోజకవర్గంలో గత ఎన్నికల్లో బిఆర్ఎస్ నేత అల్లుడు గెలుపుకోసమే అక్కడ ఆమె పోటీ చేయకుండా బిసిలను పోటీ చేయాలన్న భావన పార్టీలో ఉంది. అక్కడ కనీసం పోటీ జరుగుతోంది బిసి అభ్యర్థికి డిపాజిట్ కూడా దక్కని స్థానంలో అంతర్గతంగా చర్చ. ఈ నేపథ్యంలో అవసరానికి బిసిలను ఉపయోగించుకొని తీరక బిసిలను రాజకీయంగా ఎదగనీయకుండా తొక్కే ప్రణాళిక పార్టీలో జోరుగా సాగుతోందని బిసి నేతలు అభిప్రాయపడుతున్నారు.

అలక పాన్పులో ఇద్దరు నేతలు...

నూతన అధ్యక్షుల ఎంపిక విషయంలో సూచన ప్రాయంగానైనా జిల్లా సీనియర్ నేతలు మాజీ ఎంపీతేందర్ రెడ్డిని కానీ, రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్‌ను కానీ సంప్రదించకుండానే నిర్ణయం తీసుకోవడంపై ఈ ఇద్దరు నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర అధిష్టానం కూడా ఈ విషయం లో ఎందుకు తొందర పడిందనే అభిప్రాయం ఉంది. నారాయణపేట జిల్లా విషయంలో కూ డా సీనియర్ నేత నాగూరావు నామాజి, రతంగ పాండు రెడ్డి వంటి సీనియర్ నేతలు ఉన్నారు. వారికి కూడా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా జిల్లా అధ్యక్షుల ఎంపిక చేడయంపై వారు కూడా ఆగ్రహంతో ఉన్నట్లు సమాచారం. పార్టీలో సీనియర్ ఉన్న నేతలకు ఎవరు సమర్దులు, ఎవరు కారు,ఏ సామాజిక వర్గానికి ఇస్తే రేపు పార్టీ మనుగడ ఉంటుంది, వంటి అంశాలు తెలుసు. కానీ వీరెవరిని మాటవరుసకైనా సంప్రదించకుండా నూతన అధ్యక్షులను ఎంపిక చేయడంపై పార్టీలో దుబారం రేగుతోంది.

రెడ్డి వాదం

%ఇటీవల పార్టీలో బిసి వాదం తెరపైకి రావడంతో బిసిలు పార్టీని అక్కున చేర్చుకుంటున్నారు. గత ఎన్నికల్లో బిసిని ముఖ్యమంత్రి చేసిన పార్టీ అధిష్టానం మెనిఫెస్టోలో పెట్టడంతోనే రాష్ట్ర వ్యాప్తంగా 8 అసెంబ్లీ స్థానాల్లో పార్టీ విజయం సాధించింది. పార్టీలో రాష్ట్ర అధ్యక్షుడిగా బీసీ నేత బండి సంజయ్ ఉన్న సమయంలో జిల్లా అధ్యక్షుల విషయంలోనూ, ఇతర పోస్టుల్లోనూ బీసీ నేతలకు న్యా యం జరిగింది. అయితే కిషన్ రెడ్డి రాష్ట్ర అధ్యక్షునిగా ఎంపికైన తర్వాత జిల్లాల్లో రెడ్లకే ప్రాధాన్యమిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పాలమూరు జిల్లా విషయంలో సీనియర్ నే తలు జితేందర్ రెడ్డి, డికె అరుణలు, రెడ్డి సా మాజిక వర్గం వారే ఉన్నారు. అలాగే రాష్ట్రంలో కిషన్ రెడ్డి కూడా రెడ్డి సామాజిక వర్గం నాయకుడే కావడంతో వారి మాటలు, సూ చనలకే పరిమితం కావడం బిజెపిలోని బిసిలకు అసంతృప్తికి గురిచేస్తోంది. బిసి వాదాన్ని తొక్కి వేసి రెడ్డి వాదాన్ని తెరమీదికి తెస్తున్నారని మండిపడ్డారు.

# భారీగా తరలివచ్చిన శివభక్తులు

నంద్యాల,శ్రీశైలం పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. శుక్రవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీశైలం ఆలయానికి భక్తులు పోటెత్తారు. స్వామి అమ్మవార్ల దర్శనానికి తెల్లవారుజాము నుంచే భక్తులు క్యూ లైన్లలో బారులు తీరారు. దైవ దర్శనాని కి సుమారు 6గంటల సమయం పడుతోంది. శివనామస్మరణతో శ్రీశైలం ఆలయం మార్మోగుతోంది. భక్తుల తో ఆలయ క్యూలైన్లుకిక్కిరిసి పోయాయి. శివస్వాములతో ప్రత్యేక క్యూలైన్లు నిండిపోయాయి. భక్తులు వేకువ జామున నుంచి పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి మొక్కులు తీర్చుకుంటున్నారు. కాగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం స్వామి అమ్మవార్లు నందివాహనంపై భక్తులకు దర్శనమివ్వనున్నారు. సాయంత్రం నందివాహనంపై స్వామిఅమ్మవార్ల ఆలయ ప్రదక్షిణ, స్వామి అమ్మవార్లకు ప్రభోత్సవం నిర్వహించనున్నారు. రాత్రి పదిగంటలకు ఆలయంలో నవనందుల పాగాళంకరణ అనంతరం స్వామి అమ్మవార్ల కళ్యాణం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా భక్తులు భారీగా తరలి రానున్నారు. దీని కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో పెద్దిరాజు తెలిపారు. 9న రథోత్సవం, తెప్పోత్సవం కార్యక్రమాలు జరగనున్నాయి. 10న ధ్వజావరోహణం..11న అశ్వవాహనసేవ, పుష్పోత్సవం, శయనోత్సవం కార్యక్రమాలతో శివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. కాగా మహానంది, యాగంటి, ఓంకారం, కాల్వబుగ్గ క్షేత్రాల్లో వైభవంగా మహాశివరాత్రి వేడుకలు జరుగుతున్నాయి. స్వామివారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. శివరాత్రి కారణంగా దర్శనం కోసం భక్తులు భారీగా తరలివచ్చారు.

# వడ్డీతో సహా చెల్లిస్తాం..

శ్రీ సత్యసాయి :వచ్చే సార్వత్రిక ఎన్నికలలో టిడిపి, జనసేన కూడిమికి అధికారం ఖాయమని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమాన్ని పరుగులు పెట్టించడం డబల్ ఖాయమని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. టిడిపి ప్రభుత్వ కాలంలో, వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై బహిరంగ చర్చకు నేను సిద్ధంగా ఉన్నానని జగన్ సిద్ధంగా ఉన్నాడా అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సవాల్ విసిరారు.శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం కొత్తచెరువు మండల కేంద్రంలో శుక్రవారం శంఖారావం బహిరంగ సభ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మాట్లాడుతూ 2019 అసెంబ్లీ ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత 120 సంక్షేమ పథకాలు రద్దు చేశారని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను జగన్మోహన్ రెడ్డి నెరవేర్చలేకపోయారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కనీసం ప్రజల ముందుకు రాలేక పరదాల రక్షణలో తిరుగుతున్నారని లోకేష్ విమర్శించారు. మహిళల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశానని చెప్పుకుంటున్న జగన్ తన చెల్లి, తల్లి కి అన్యాయం చేసిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు. తన నాన్న వివేకానంద రెడ్డిని జగన్, అతని అనుచరులే చంపించారని జగన్ బాబాయ్ వివేకానంద రెడ్డి కూతురు సునీత బహిరంగంగా చెబుతున్న ఇంతవరకు జగన్మోహన్ రెడ్డి సమాధానం ఇవ్వకపోవడం విచారకరమన్నారు. ప్రపంచంలోనే జగన్ లాంటి ఉన్మాది ఎక్కడ ఉండరని, ఇలాంటి ముఖ్యమంత్రి ఎన్నుకోవడం వల్ల రాష్ట్రం 20 సంవత్సరాలు అభివృద్ధిలో వెనక్కి పోయిందన్నారు. పాలిచ్చే ఆవులు వదులుకొని, తన్నే దున్నపోతును ఎన్నుకున్నారని నారా లోకేష్ అన్నారు. దేశానికే సంక్షేమ పథకాలను పరిచయం చేసిన ఘనత ఎన్టీఆర్ కు దక్కుతుందని, జగన్మోహన్ రెడ్డి నిక్కర్లు వేసుకున్న రోజుల్లోనే డ్వాక్రా సంఘాలను చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టారన్నారు. ఒక చేత్తో డబ్బులు ఇస్తూ మరో చేత్తో రెట్టింపు లాక్కుంటున్న ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. తాను అధికారంలోకి వస్తే సంపూర్ణ మధ్య పాన నిషేధం చేస్తానని, అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యపాన నిషేధం చేయకపోగా విషపూరిత మద్యాన్ని అమ్ముతూ ప్రజలను తీవ్ర అనారోగ్యానికి గురి చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా అంటే టిడిపికి ఎంతో ప్రాణం కావున అనంతపురం జిల్లాలో కియా పరిశ్రమ స్థాపించడానికి చంద్రబాబునాయుడు ఎంతో కృషి చేశారన్నారు. హంద్రీనీవా కాలవ నిర్మాణం పూర్తి చేశామని అందుకే అనంతపురం జిల్లాలో చెరువులు నీటితో కళకళలాడుతున్నాయన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో డ్రిప్ ఇరిగేషన్ కు టిడిపి హయాంలో రూ .1000 కోట్లు ఖర్చు పెట్టామని, హార్టికల్చర్ హబ్బుగా మార్చామన్నారు. అరటి రైతులకు రెట్టింపు ఆదాయం తెచ్చామని, కానీ జగన్మోహన్ రెడ్డి అనంతపురం, శ్రీ సత్య సాయి జిల్లాలో కరువు ఉన్నా కరువు జిల్లాలుగా ప్రకటించకపోవడం విశారకరమన్నారు. కరువు జిల్లాలుగా ప్రకటించి తక్షణమే ఉపాధి పనులు ప్రారంభించి, రైతులకు ఇన్పుట్ సబ్సిడీ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. టిడిపి హయాంలో వేరుశనగ పంట నష్టపోయిన రైతులకు రెండువేల కోట్లు ఇన్పుట్ సబ్సిడీ ఇచ్చామన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించడానికి పారిశ్రామికవేత్తలు భయపడాల్సిన పరిస్థితిని జగన్మోహన్ రెడ్డి కల్పించారని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత పుట్టపర్తిని టూరిజం హబ్బుగా మారుస్తామన్నారు.శ్రీ భగవాన్ సత్యసాయి బాబా జన్మించిన పుట్టపర్తి ప్రశాంతతకు మారుపేరని కానీ పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి వల్ల ఇక్కడ ప్రశాంతత దెబ్బతిని దౌర్జన్యాలు, భూకబ్జాలు పెరిగిపోయాయని విమర్శించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత పుట్టపర్తి నియోజకవర్గంలోని 193 చెరువులను కృష్ణా జలాలతో నింపుతామని హామీ ఇచ్చారు. అదేవిధంగా కొత్తచెరువు, పుట్టపర్తి బుక్కపట్నం లను కలుపుతూ రింగ్ రోడ్ వేస్తామని హామీ ఇచ్చారు. కప్పల బండ దగ్గర గల ఏపీఐఐసీలో పరిశ్రమలు స్థాపిస్తామన్నారు. వైకాపా పాలనలో కొందరు అధికారులు ఇస్తారాజ్యంగా వ్యవహరిస్తున్నారని వారు తగిన మూల్యం చెల్లించుకుంటారన్నారు. బ్యాంకులను మోసం చేసిన ఘనత పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డికే దక్కుతుందని ఇలాంటి వ్యక్తి ప్రజలను మోసం చేయడా అని ప్రశ్నించారు. చంద్రబాబు ఆరు సంక్షేమ పథకాల గురించి ప్రతి ఇంటికి తెలియజేయాల్సిన బాధ్యత టిడిపి నాయకులు కార్యకర్తలపై ఉందన్నారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పై లోకేష్ ప్రశంసల వర్షం కురిపించారు.

పవన్ కు లోకేష్ ప్రశంసలు

చంద్రబాబు అరెస్టు తర్వాత మొదటి ఫోన్ పవన్ దగ్గర నుంచి వచ్చింది:– టిడిపి అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ను అక్రమ కేసులో పోలీసులు అరెస్టు చేసిన తర్వాత జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నుంచి తనకు మొదటి ఫోను వచ్చినట్లు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బహిరంగ సభలో పేర్కొన్నారు. అధైర్య పడవద్దు నేనున్నానంటూ ధైర్యం చెప్పాడని, నారా లోకేష్ పవన్ కళ్యాణ్ ను కొనియాడారు. టిడిపి జనసేన ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

1984 చరిత్రలో నిలిచిన సంవత్సరం

# దేశానికి గర్వకారణం మహిళా క్రీడాకారులు

హైదరాబాద్,క్రీడారంగంలో మెరుపులు పూయిస్తున్న ఎందరో మహిళా క్రీడాకారులు భారత కీర్తిపతాకాన్ని ఆకాశంలో ఎగురవేశారు. సానియా మీర్జా,సైనా నెహ్వాల్, పివి సింధు, మేరీ కోమ్,స్మృతి మందాన వంటి వారు ప్రస్తుత సమాజంలో ఇంకా తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నారు. వారు క్రీడారంగంలో చేస్తున్న కృషి భారత ఆత్మగౌరవాన్ని నిలబెట్టింది. క్రికెట్‌లో కూడా తమకు ఎదురు లేదని చూపుతున్నారు.ఇందులో తెలుగమ్మాయి పివి సింధు ఎన్నో అద్భుతాలతో రాణించి పద్మశ్రీని దక్కించుకుంది. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణంతో మెరిసిన పి.వి.సింధు కృషి అభినందనీయం. ఆమె ఎలాంటి ప్రోత్సాహం లేకుండానే రాకెట్ పట్టి ఎంతో కఠిన దీక్షతో ఈ దశకు చేరుకుంది.ఈ యజ్ఞంలో ఆమె ఎక్కడా తడబాటుకు గురికాకుండా, ఆత్మస్థైర్యం కోల్పోకుండా అప్రతిహతంగా ముందుకు సాగిన తీరు అభినందనీయం. ఇంతటి ఘనకీర్తి సాధించడానికి వ్యక్తిగతంగా ఆమె కష్టపడితే ఆమె కష్టానికి తల్లిదండ్రులు, కోచ్ పుల్లెల గోపీచంద్ తోడ్పడ్డారు. అయితే ఆర్థికంగా కూడా ఆమె ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఆరుసార్లు ప్రపంచ చాంపియన్‌షిప్‌లో పోటీపడినా స్వర్ణం గెలవడం సింధుకు మరచిపోలేని అనుభూతిగా మిగిలింది.గతంలో వరుసగా రెండేళ్లు సెమీ ఫైనల్ చేరి కాంస్య పతకాలతోనే సరిపెట్టుకుని, ఆ తర్వాత వరుసగా రెండేళ్లు ఫైనల్ చేరినా రజత పతకానికే పరిమితమైంది. పక్కా ప్రణాళికతో సిద్ధమై అనుకున్నది సాధించి, విశ్వకిరీటాన్ని అందుకొన్న తొలి భారత క్రీడాకారిణిగా గణుతి కెక్కింది. 'రియో'తో మొదలైన జోరును ఇంకా కొనసాగిస్తున్న సింధు ప్రపంచ టోర్నీ స్వర్ణంతో తన స్థాయిని మరింత పెంచుకుంది. నిజానికి రియోలో ఒలంపిక్స్‌లో సింధు రజత పతకం, సాక్షి కంచు పతకం సంపాదించడంతో భారత్ పరువు నిలిపారు. అయితే ఒలంపిక్స్ పట్టికలో మనం ఎప్పుడూ కింది నుంచి ఫస్ట్ ఉండడానికి ప్రయత్నిస్తున్నాం. సింధులాంటి వారు పతకాలు సాధించారంటే అందులో ప్రభుత్వాల ఘనకార్యం ఏమీ లేదు. వారు తమ సొంతంగా ఆట నేర్చుకుని మన పరవును నిలబెట్టేందుకు ప్రయత్నించారు. నిజానికి ముందునుంచే ప్రభుత్వాలు వీరిని ప్రోత్సహించి ఉంటే బంగారు కొండల్లా మెరిసేవారు. బేటీ బచావో..బేటీ పడావో నినాదంగా మారరాదు. సింధును స్ఫూర్తిగా తీసుకుని ఆడపిల్లలకు ప్రత్యేక శిక్షణ ఇప్పించాలి. ఆడపిల్లల క్రీడలకు, విద్యకు ఉచిత సౌకర్యాలు, మినహాయింపులు ఇవ్వాలి. అలా చేయడం ద్వారా సింధు లాంటి ఎందరినో తయారు చేసుకోవాలి. సింధు సాధించిన విజయంతో దేశంలో బ్యాడ్మింటన్‌కు మరింత ఊపు వస్తుందనడంలో సందేహం లేదు. సింధు గెలిచిన స్వర్ణపతకం దేశంలో షటిల్ విప్లవానికే కాకుండా క్రీడా విప్లవానికి, ప్రభుత్వాలు కళ్లు తెరవడానికి తెరతీయాలని కోరుకుందాం. సైనాకు తోడు సింధు, కశ్యప్, జ్వాల, అశ్విని లాంటి క్రీడాకారిణులు కూడా ప్రపంచ స్థాయికి ఎదగడంతో రాకెట్‌కు మరింత ఊపొచ్చింది. ఇప్పటిదాకా భారత బ్యాడ్మింటన్‌లో సాధించిన పురోగతి అంతా ఒక ఎత్తయితే.. సింధు స్వర్ణం గెలవడం మరో ఎత్తు. ఇకపోతే స్మృతి మంధానలాంటి వారుక్రికెట్‌లో అత్యున్నత స్థాయికి చేరారు. అన్నింటికిమించి కరణం మల్లేశ్వరి ఢిల్లీ స్పోర్ట్స్ వర్సిటీ విసి కావడం గర్వకారణం. అలా అన్ని ప్రభుత్వాలు కూడాక్రీడాకారులను ప్రోత్సహించేలా నిర్ణయాలు ఉండాలి.

# దేశంలో పేదరికం తగ్గిందా?..

న్యూఢిల్లీ, గడిచిన దశాబ్దకాలంలో 5 శాతం మంది భారతీయులు పేదరికం నుంచి బయటపడ్డారని కేంద్ర ప్రభుత్వం ఇటీవల గొప్పగా ప్రకటించింది. 2011-12 కుటుంబ వినిమయ వ్యయ సర్వేతో పోలుస్తూ.. నీతి ఆయోగ్ తన నివేదికలో ఈ విధంగా పేర్కొం ది. కానీ, 2011-12 సర్వేలోని ప్రమాణాలను ప్రభుత్వం తీసుకోకుండా.. ప్రస్తుత ఆదాయం, రూ.లు, ఉచిత పథకాల ఆధారంగా పేదరికం తగ్గిందని ప్రకటించడం. ఈ విధానం ఏ మాత్రం సమంజసం కాదని ఆర్థికవేత్తలు చెప్తున్నారు. పేద, మధ్య తరగతి నడ్డి విరుస్తుంటే 'పేదరికం తగ్గింది' అని బీజేపీ సర్కార్ గొప్పలకు పోవడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ముఖ్యంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎన్నడూ లేనివిధంగా ఈ మధ్యకాలంలో నిరుద్యోగం పెరిగిపోయింది. ఏటా లక్షల మంది యువత డిగ్రీ, బీటెక్ పట్టాలు తీసుకొని జాబ్ మార్కెట్లోకి అడుగుపెడుతున్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలులేక కోట్ల మంది నిరుద్యోగులు రోడ్ల వెంట తిరుగుతున్నారు. ఆకలికి అలమటిస్తున్నారు. ఈ వాస్తవాలను విస్మరిస్తున్న కేంద్రం పేదరికం తగ్గుతుందని చెప్పడం హాస్యాస్పదం. విగ్రహాలు నిర్మిస్తూ, సామాన్యులకు అందుబాటులో లేని వందేభారత్ రైళ్లను ప్రవేశపెడుతూ.. ఇదే అభివృద్ధి అని ప్రజలను పాలకులు మభ్యపెడుతున్నారు. త్వరలో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా భారత్ అవతరిస్తుందని చెప్తూ పేదరికంపై అసత్య ప్రచారం చేస్తున్నారు. ప్రజల కనీస అవసరాలైన కూడు, గూడు, గుడ్డ కూడా లేకుండా కోట్ల మంది భారతీయులు ఇప్పటికీ దీనావస్థలో బతుకుతున్నారు. అందుకే అటు కేంద్రం, ఇటు రా రాష్ట్ర ప్రభుత్వం, సంక్షేమ పథకాలు అమ లు చేస్తున్నాయి. రేషన్ బియ్యం ఇచ్చా యి. వాస్తవానికి ప్రజలు పేదరికం నుంచి బ యటపడితే ఉచిత, సంక్షేమ పథకాలు తగ్గాలి కదా! మరి రోజురోజుకు పెరగడం ఏమిటి?నిజంగా పేదరికం తగ్గితే వలసలు ఆగాలి కదా? రోజురోజుకు అంతర్గత, వలసలు పెరగడం దేనికి సంకేతం? కనీసం తాగునీరు కూడా దిక్కులేని ఆవాసాలు నేటికీ అనేక చిత్రాలలో కనిపిస్తుండటం విచారకరం. ఇప్పటికీ గిరిజనులు డోలీలను ఆధారం చేసుకొని ప్రయాణిస్తున్నారు. విద్యుత్తు సరఫరాకు నోచుకోక లక్షల ఇండ్లు అంధకారంలోనే మగ్గుతున్నాయి. ఆకలి సూచీలో మన స్థానం ఏంటో అందరికీ తెలుసు. నిత్యావసర సరుకులు, డీజిల్, పెట్రోల్ ధరలు ఎలా మండుతున్నాయో.. ఆ మంటల్లో మన వేతనాలు ఎలా కరిగిపోతున్నాయో పాలకులకు తెలియడం లేదా? కేవలం సెన్సెక్స్ నిఫ్టీ సూచీలు రికార్డు స్థాయిలో రాణించడం, ప్రతీ నెలా రికార్డు స్థాయిలో జీఎస్టీ వసూళ్లు నమోదైతే దేశం అభివృద్ధి చెందిందా? 'మేడిపండు చూడ మేలిమై ఉండు' అన్నట్టు ఉంది మన దేశ ఆర్థిక పరిస్థితి. పేద, మధ్య తరగతి ప్రజల జీవన ప్రమాణాలు ఎలా ఉన్నాయో ఇకనైనా పాలకులు గ్రహించాలి. ప్రభుత్వ అనుకూల సంస్థల లెక్కలకు, వాస్తవ పరిస్థితులకు మధ్య ఉన్న అంతరాన్ని తెలుసుకోవాలి.ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లోనూ వ్యవసాయ రంగానికి తక్కువ నిధులు కేటాయించారు. రాయితీలపై కోత విధించారు. ఉన్నత విద్యా రంగానికి కేటాయింపులు అంతమాత్రమే. ప్రత్యేకించి యూజీసీకి 60 శాతం మేర నిధులు తగ్గించారు. నేటికీ మన దేశ ఆర్థికవ్యవస్థకు వెన్నెముక వ్యవసాయ రంగమే. అటువంటి రంగానికి నిధుల్లో కోత విధించడం ఆందోళన. దేశ రాజధానిలో తమ న్యాయపరమైన హక్కుల కోసం రైతులు అవిశ్రాంతంగా పోరాడుతున్నారు. వారి ప్రధాన డిమాండ్ అయిన కనీస మద్దతు ధరకు నేటికీ మోదీ సర్కార్ భరోసా ఇవ్వడం లేదు. దీన్నిబట్టే రైతులకు పాలకులు ఇస్తున్న ప్రాధాన్యత ఏంటో అర్థం చేసుకోవచ్చు.పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఇప్పటికైనా రైతులు, దేశ ప్రజల వాస్తవాలను గ్రహించాలి. సామాన్యులు, రైతులు, యువత ఆశయాలను నెరవేర్చే పార్టీలకు ప్రజలు అండగా నిలవాలి.

# హైదరాబాద్ అభివృద్ధిలో కేటీఆర్ పాత్రను చరిత్ర నుంచి తుడిచివేయలేరు

హైదరాబాద్,పాట్నీ-తూంకుంట మధ్య ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ శంకుస్థాపన సమయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం, కేటీఆర్‌పై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై సీఎం బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ చేశారు. మినిమం నాలెడ్జ కూడా లేకుండా.. కేవలం ప్రచారం కోసమే రేవంత్ రెడ్డి ఎలివేటెడ్ కారిడార్‌కు శంకుస్థాపన చిత్రం. రక్షణ శాఖ భూములను సాధించడంలో రేవంత్ రెడ్డి పాత్ర శూన్యమని అన్నారు. కేటీఆర్ శ్రమ.. ప్రచారం ఏమో రేవంత్ రెడ్డి అని. తెలంగాణ భవన్‌లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మన్నె క్రిశాంక్ మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

రేవంత్ రెడ్డికి అవగాహన లేదు

జూబ్లీహిల్స్ నుంచి శామీర్‌పేట వరకు, మేడ్చల్ హైవేలో స్కైవేలతో పాటు ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు కేసీఆర్ ప్రభుత్వం ఎస్ఆర్‌డీపీ ప్రాజెక్టును ప్రతిష్ఠాత్మకంగా చేపట్టేందుకు మన్నె క్రిశాంక్ గుర్తు చేశారు. ఎస్ఆర్‌డీపీలో భాగంగా 48 ప్రాజెక్టులు టేకోవర్ చేస్తే.. అందులో కేసీఆర్ పదవీకాలం పూర్తయ్యేసరికి 36 ప్రాజెక్టులను పూర్తి చేశామని చెప్పారు. బాలానగర్ ఫ్లైఓవర్, కొత్తగూడ ఫ్లైఓవర్, ఎల్బీనగర్ ఫ్లైఓవర్, ఆనంద్‌బాగ్ లెన్, నాగోలు ఫ్లైఓవర్, కామినేని ఫ్లైఓవర్, అండర్‌పాస్‌లు, మైండ్‌స్పేస్ జంక్షన్, బయో డైవర్సిటీ ఇలా దాదాపు 36 ప్రాజెక్టులను ఎస్ఆర్ఆర్‌డీపీలో పూర్తి చేసేందుకు కేసీఆర్ ప్రభుత్వం ముందుకొచ్చింది. ఈ ప్రాజెక్టుల్లో భాగంగా రక్షణ స్థలాలు ఉన్న కంటోన్మెంట్ ఏరియా చిక్కుముడిగా మిగిలిపోయింది. కంటోన్' భూముల విషయంలో కేసీఆర్ హయాంలో అప్పటి మున్సిపల్ ప్రభుత్వ శాఖ మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవ తీసుకుని పదే పదే రక్షణ శాఖ మంత్రులు, అధికారులు కలిసి.. వారి భూములను హెచ్ఎండీఏకు కేటాయించేలా కృషి చేశారు. దీనికోసం సుష్మా స్వరాజ్, అరుణ్ జైట్లీ, మనోహర్ పారికర్, నిర్మలా సీతారామన్, రాజ్‌నాథ్ ఇలా ఎంతోమంది రక్షణ మంత్రులను కలిసి స్కైవేల నిర్మాణం కోసం రక్షణ శాఖ భూములను కోరినట్లు గుర్తు చేశారు. కానీ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం కొబ్బరికాయ కొట్టిన రేవంత్ రెడ్డి మాత్రం కేటీఆర్ పాత్ర లేదని దుష్ప్రచారం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు రేవంత్ రెడ్డికే అవగాహన లేదని అన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్ల కోసమే శంకుస్థాపన

రక్షణ శాఖ భూములను తెలంగాణ ప్రభుత్వానికి కేటాయించడంలో అసలు రేవంత్ రెడ్డి పాత్ర లేదని క్రిశాంక్ స్పష్టం చేశారు. అందుకు ఆధారాలు కూడా ఉన్నాయని చెప్పారు. ఈ మేరకు రక్షణ శాఖ భూములను రాష్ట్రానికి అప్పగిస్తూ కేంద్రం జారీ చేసిన ఉత్తర్వులను చూపించారు. అందులో రక్షణ మంత్రిత్వ శాఖకు 750 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, హెచ్ఎండీఏ అందించింది.. అలాగే ఐడెంటిఫై చేసిన భూములకు సమానమైన ల్యాండ్‌స్‌ను రక్షణ శాఖకు అప్పగించాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దీని వెనుక చాలా ఎక్సర్‌సైజ్ ఉందని.. కేటీఆర్ బహిరంగ మున్సిపల్ శాఖ అధికారులు ఈ అధ్యయనం చేసి కేంద్రానికి పంపించారని తెలిపారు. ఇందులో ఎన్ని ల్యాండ్స్ ఐడెంటిఫై చేశారు. అసలు ఏ ల్యాండ్ ఎక్కడ ఉంది? అందులో ఏది ఏ1 డిఫెన్స్ ల్యాండ్? ఏది బీ1 డిఫెన్స్ ల్యాండ్? ఏది బీ2 డిఫెన్స్ ల్యాండ్ అనే కనీస అవగాహన కూడా రేవంత్ రెడ్డికి లేదు. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణాలు ఎలా చేపట్టాలనే దానిపై కేసీఆర్ ప్రభుత్వంలో అనేక రాష్ట్రాలకు బృందాలను పంపించి అధ్యాయం చేయించారు.. డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మాణ ప్రణాళికలు కూడా రూపొందించారని తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి నిన్న విడుదల చేసిన నమూనాలో కేవలం స్కైవే మాత్రమే ఉందని.. మెట్రో ఫెసిలిటీ ఎక్కడా కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం



చేశారు. కేవలం మల్కాజ్‌గిరి పార్లమెంట్ నుంచి ఓట్లు పడాలనే ఉద్దేశంతో హుటాహుటిన.. కనీస అవగాహన లేకుండా ఎలివేటెడ్ కారిడార్ కోసం శంకుస్థాపన.

ఆ మీటింగ్‌కు రాకుండా ఎక్కడికి వెళ్లావ్

శాఖ రక్షణ భూములను అప్పగించాలని గతంతో కేసీఆర్ ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపిస్తే.. కేంద్ర రక్షణ శాఖ పుణె కంటోన్మెంట్ బోర్డుకు ఓ లేఖ పంపిందని క్రిశాంక్ తెలిపారు. స్పందించిన పుణె కంటోన్మెంట్ బోర్డు.. సికింద్రాబాద్ కంటోన్‌మెంట్ బోర్డుకు కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతిపాదనలను పంపించి.. దానిపై తీర్మానం చేయాలని ప్రత్యేకంగా బోర్డు సమావేశం కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. అయితే ఈ సమావేశానికి మల్కాజ్‌గిరి ఎంపీ హోదాలో ముఖ్య అతిథిగా రావాల్సిన రేవంత్ రెడ్డి హాజరు కాలేదని బయటపెట్టారు. ఆ సమావేశానికి సంబంధించి పుణె, సికింద్రాబాద్ కంటోన్‌మెంట్ బోర్డు వెబ్‌సైట్‌లో మినట్స్ ఆఫ్ ది మీటింగ్స్ చూస్తే ఈ విషయం తెలుస్తుందని అన్నారు. కీలక సమావేశం జరిగినప్పుడు ఎందుకు హాజరు కాలేదని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. అప్పుడు మీటింగ్ రాణి రేవంత్ రెడ్డి.. ఇప్పుడు క్రెడిట్ దొబ్బేయాలని ప్రయత్నించారని. రక్షణ భూములను సాధించడంలో శ్రమ ఏమో కేటీఆర్‌ది.. ప్రచారం ఏమో రేవంత్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. పదే పదే ఢిల్లీ వెళ్లి రక్షణ శాఖ మంత్రులను ప్రత్యేకంగా కలిసి కేటీఆర్ సాధించిన దాన్ని రేవంత్ రెడ్డి ప్రచారం చేసుకుంటున్నారని క్రిశాంక్.

ఒక్కటి డిసైడ్ అవ్వు

కేసీఆర్ ప్రభుత్వానికి, బీజేపీ ప్రభుత్వానికి మధ్య ఘర్షణ కారణంగా రక్షణ శాఖ భూముల అప్పగింతలో జాప్యం జరిగిన రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపైనా క్రిశాంక్. బీజేపీకి బీఆర్ఎస్ బీటీమ్ అని రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ ప్రచారం చేసి.. అమాయకపు తెలంగాణ ప్రజలను మోసం చేసి.. అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు దండుకున్నారని అన్నారు. ఇప్పుడు అధికారంలోకి రాగానే.. కేసీఆర్‌కు బీజేపీతో ఘర్షణలు ఉన్నాయని.. అందుకే రాష్ట్రానికి ఏమీ రాలేదని తెలుస్తోంది. బీటీమ్ అని నువ్వే అంటావ్.. ఘర్షణలు ఉన్నాయని నువ్వే అంటావ్.. ఏదో ఒకటి డిసైడ్ అయ్యి చెప్పు రేవంత్ రెడ్డి అని. వాస్తవం ఉన్నట్లు రేవంత్ రెడ్డికి అవగాహన లేదని పునరుద్ఘాటించారు. ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చినట్టుగా కేవలం ప్రచారం కోసమే హుటాహుటిన స్కైవేల నిర్మాణానికి శంకుస్థాపన చేసి ఎద్దేవా చేశారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ ప్రజలను మోసం చేయడానికి మాత్రమే ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ శంకుస్థాపనలు ప్రదర్శించబడ్డాయి. మీరు ఎన్ని అబద్ధపు ప్రచారాలు చేశారో.. హైదరాబాద్ నగరానికి, మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధిలో కేటీఆర్ పాత్రను చరిత్ర నుంచి తుడిచివేయలేరని స్పష్టం చేశారు.

# ఆర్థికంపై ఫోకస్?!



హైదరాబాద్,రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు నానాటికీ ఆందోళనకరంగా మారుతున్నాయి. లెక్కకు మించిన సంక్షేమ పథకాలు, పేరుకుపోయిన వేల కోట్ల పెండింగ్ బిల్లులు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం ముందు మార్గాలేవీ కనిపించడం లేదు. ఆమ్దానీ తక్కువ.. ఖర్చు ఎక్కువ అన్నట్లుగా ఆర్థిక అంచనాలు మారిపోయాయి. మారిన సర్కారు సరే.. మరి బిల్లులెట్లా? అనే ప్రశ్న అటు కాంట్రాక్టర్లను, ఇటు ప్రభుత్వ వర్గాలనూ వెంటాడుతున్నాయి. భారీగా నిధులు అవసరం ఉన్నాయి. అయినా గత ప్రభుత్వంలో పనిచేసిన కాంట్రాక్టర్లకు రేవంత్ సర్కారు ఫండ్స్? సమకూర్చడంపై దృష్టిపెట్టినట్టు తెలుస్తోంది. కాగా, ఆలస్యమైన బిల్లులతో కాంట్రాక్టర్ల ఆందోళన చెందుతున్నట్టు సమాచారం. క్షేత్రస్థాయిలో అసంపూర్తి నిర్మాణాలను పూర్తిచేసే మార్గాలను కూడా పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది. అధికారిక సమాచారం మేరకు.. రాష్ట్ర వ్యాప్తంగా అన్నిశాఖల ద్వారా పూర్తియిన వివిధ కాంట్రాక్టు పనులకు సంబంధించి మొత్తం పెండింగ్ బిల్లుల సంఖ్య 4,78,168 లక్షలుగా ఉంది. వాటిని చెల్లించేందుకు ప్రాథమిక అంచనాల మేరకు నిధుల అవసరం రూ.40,154 కోట్లు అవసరమని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి.

పెరిగిన సంక్షేమ పథకాల వ్యయం..

అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలతో పాటు ఇప్పటికే అమల్లో ఉన్న అనేక సంక్షేమ పథకాలను ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత, అవసరం కాంగ్రెస్ ప్రభుత్వం ముందు నిలిచింది. ఈ పరిస్థితుల్లో సంక్షేమ పథకాల వ్యయం అనేక రెట్లు పెరిగిపోయింది. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలుకే సుమారుగా రూ.66వేల కోట్లు అవసరమవుతున్నాయి. ఈ పరిస్థితుల నుంచి భయటపడేందుకు నిధుల సమీకరణ దిశగా సర్కారు మార్గాలను అన్వేషిస్తోంది. అయితే.. ఆర్థిక పరిస్థితుల నుంచి బయటపడటం ఇప్పటికిప్పుడు అంత ఈజీ కాదని ఆర్థిక రంగ నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

అదనపు రుణాల కోసం ప్రయత్నాలు..

గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో పెట్టిన బిల్లులు సహా వివిధ పథకాలు, ఉద్యోగులకు సంబంధించి నిధుల సమీకరణపై రేవంత్? ప్రభుత్వం దృష్టి సారించింది. ఎఫ్ఆర్‌బీఎం నిబంధనలను సడలించి అదనంగా రుణాలు తీసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ఈ త్రైమాసికంలో అనుమతిస్తే బిల్లుల చెల్లింపులకు నిధులు సమకూరుతాయని అధికార వర్గాలు భావిస్తున్నాయి. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ పథకాలు, ఉద్యోగులు, కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బిల్లులకు సంబంధించి నిధుల సమీకరణపై దృష్టి సారించింది. అన్నీ కలిపి మొత్తం 4 ,78,168 బిల్లులు ఖజానాల్లో పెండింగ్‌లో ఉన్నాయి. వీటికి రూ.40,154 కోట్లు చెల్లించాల్సి ఉంది. నిధులు లేకపోవడంతో వీటిలో కొన్ని ఏడాదికి పైగా పెండింగ్‌లో ఉన్నట్లు ఆర్థిక శాఖ తాజాగా నివేదించింది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వానికి వస్తున్న ఆదాయంతో వీటన్నింటినీ ఇప్పటికిప్పుడు చెల్లించడం సాధ్యమయ్యే పని కాదు. దీంతో నిధుల సమీకరణ మార్గాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది.

పెండింగ్‌లో ఆ బిల్లులు ఎందుకున్నాయి..

కేంద్రం ఎఫ్ఆర్‌బీఎం నిబంధనలను సడలిస్తే అదనంగా రుణాలు తీసుకునే అవకాశం ఉందని భావిస్తోంది. ఇదే సమయంలో అసలు 4.78 లక్షల బిల్లులు సుదీర్ఘ కాలంగా ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయన్న అంశంపైనా శాఖల వారీగా సర్కారు వివరాలు సేకరిస్తోంది. మామూలుగా ప్రతి ఆర్థిక ఏడాదిలో ప్రతి త్రైమాసికానికి బడ్జెట్ కేటాయింపుల ప్రకారం అన్ని శాఖలకు ప్రభుత్వం నిధులు విడుదల చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఏప్రిల్ నెల నుంచి జూన్ నెల వరకు తొలి విడత, జులై మాసం నుంచి సెప్టెంబర్ వరకు రెండో విడత, అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు మూడో విడత, జనవరి నుంచి మార్చి వరకు నాలుగో విడత నిధులు విడుదల చేస్తూ.. అన్ని శాఖలకు ఆర్థిక శాఖ బడ్జెట్ రిలీజ్ ఆర్డర్ జారీ చేస్తుంది. అయితే ఈ ఆర్థిక సంవత్సరం (2023-24)లో అసెంబ్లీ ఎన్నికల కారణంగా చాలా శాఖలకు మూడో త్రైమాసికం నిధులూ విడుదల చేయలేదు. అంతకుముందు రెండు త్రైమాసికాల్లోనూ కొన్ని ఎంపిక చేసిన శాఖలకే బడ్జెట్ విడుదలైనట్లు కొత్త సర్కారు లెక్కలు తేల్చింది.

గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన పనులపై పరిశీలన

గతడిచిన రెండు త్రైమాసికాల్లో ఏ ఒక్క పెండింగ్ బిల్లు కూడా పరిష్కారం కాకపోవడంతో, అందుకోసం ప్రభుత్వం బడ్జెట్ విడుదల చేయకపోవడంతో క్షేత్రస్థాయిలో రాజకీయ వ్యవస్థతో ముడిపెట్టుకుని ఉన్న ఈ సమస్య నానాటికీ జఠిలమవుతోంది. కొన్ని శాఖలు ఖజానాకు సమర్పించిన బిల్లుల్లో ఐదారు నెలల నుంచి అసలు మొదటిదశ చెల్లింపులే జరగనివి కూడా ఉన్నాయి. వీటిల్లో ప్రభుత్వ ఉద్యోగుల పర్సనల్ బిల్లులే రూ.1000 కోట్లకు పైగా పెండింగులో ఉన్నాయి. ఇక పలు సంక్షేమ పథకాలకు సంబంధించి ప్రభుత్వ వాటా కింద చెల్లించాల్సిన రాయితీ (సబ్సిడీ) నిధుల కోసం ప్రజలు సమర్పించిన బిల్లులు సైతం పెద్ద సంఖ్యలో ఉన్నాయి. పలు అభివృద్ధి పనులకు సంబంధించి వివిధ కాంట్రాక్టర్లు మొత్తం 10,169 బిల్లులు పెట్టగా, వీటికి చెల్లించాల్సిన రూ.10,498 కోట్లు విడుదల చేయాల్సి ఉంది. ఇదిలా ఉండగా గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన పలు పనులపై కాంగ్రెస్ సర్కార్ నిశితంగా తనిఖీలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ బిల్లులకు ఇప్పటికిప్పుడు బడ్జెట్ విడుదల చేస్తారా అనేది అనుమానమేనని అధికార వర్గాలు చెబుతున్నాయి.

# షీటీమ్స్‌తో దడ

హైదరాబాద్,తెలంగాణలో మహిళల రక్షణకు షీ టీమ్స్ ఏర్పాటు చేశాక మంచి ఫలితాలు వస్తున్నాయి. మహిళలకు అండగా అవి బాగా పనిచేస్తున్నాయి. మహిళా దినోత్సవం సందర్భంగా అనేక కార్యక్రమాలతో చైతన్యం చేపట్టారు. ఇకపోతే షీ టీమ్స్ ఏర్పాటు చేసినప్పుడు దీనిని బలోపేతం చేసి మహిళలకు అండగా నిలవడంలో స్వాతి లక్రా కృషి ప్రశంసనీయం. సిటీ పోలీస్ తరపున షీటీమ్స్ బాగా పనిచేయడంతో అనేక రాష్ట్రాల్లో దీనిని విస్తరించారు. ఇదో రకంగా తెలంగాణ షీ టీమ్స్‌కు దక్కిన గౌరవంగా చూడాలి. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పలు కార్యక్రమాలు చేపట్టారు. షీటీమ్స్ ఏర్పడినందున వారి పాత్రను,కృషిని అభినందించాల్సిందే. ఎన్నో క్లిష్టమైన సమస్యలను, కేసులను పరిష్కరించడంతో పాటు..మహిళలకు తామున్నామన్న భరోసా ఇవ్వడంలో షీ టీమ్స్ విజయం సాధించాయి. డయల్ 100, మహిళా భద్రత, షీ టీమ్స్ గురించి అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించారు. ఉమెన్ సేఫ్టీ విషయంలో అనేక చర్యలు తీసుకున్నారు. మహిళలను వేధించిన లేదా రేప్ కేసుల్లో నిందితులకు శిక్ష ఖరారు చేయించడంలో షీటీమ్స్ కీలక భూమిక పోషించాయి. యువతులు, మహిళలు ఇక నగరంలో నిర్భయంగా ఉండొచ్చన్న భరోసా దక్కడంలో ఈ టీమ్స్ బాగ కృషి చేస్తున్నాయి. వారికి అండగా, రక్షణగా 'షి' బృందాలను ఏర్పాటు చేసి వారి భద్రతకు తెలంగాణ ప్రభుత్వం ముందడుగేసింది. స్వాతిలక్రా ఆధ్వర్యంలో పనిచేసే ఈ బృందాల్లో అందరూ మహిళా పోలీసులే ఉంటారు. ఒక్కో బృందంలో ఐదుగురు మహిళా పోలీసులు ఉంటారు. వీరంతా సాధారణ డ్రెస్‌లోనే ఉంటారు. బస్టాపులు, రైల్వేస్టేషన్లు, ఆటోస్టాండ్ల వద్ద, కళాశాలల వద్ద నిఘా వేస్తారు. మహిళలను వేధింపులకు గురి చేసిన వారిని తక్షణమే అదుపులోకి తీసుకుంటారు. ఆపదలో ఉన్నప్పుడు వెంటనే 100కు ఫోన్ చేస్తే తక్షణ సాయం అందిస్తామని స్వాతిలక్రా మహిళలకు సూచించారు. ఈవ్ టీజింగ్‌కు పాల్పడుతూ షి బృందాలకు పట్టుబడిన వారు జాగ్రత్తగా ఉండకపోతే వారిపై క్రైమ్‌షీట్ తెరుస్తారు. ఆ వివరాలు అన్ని పోలీస్‌స్టేషన్లలో అందుబాటులో ఉండేలా సెంట్రల్ డేటాలో పొందుపరుస్తారు. ఈవ్‌టీజర్ల తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి వారి సమక్షంలో కౌన్సిలింగ్ ఇస్తారు. చట్ట ప్రకారం శిక్షించడమే కాకుండా, మళ్లీ పట్టుబడితే నిర్భయ కేసును నమోదు చేస్తారు. ఈవ్‌టీజర్లపై నిర్భయంగా ఫిర్యాదు చేయొచ్చని, ఫిర్యాదు చేసిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. మొత్తంగా గతంతో పోలిస్తే షీ టీమ్స్ ఏర్పడ్డ తరవాత అనేక విజయాలు సాధించారు. అన్నింటికి మించి మహిళలకు భరోసా దక్కింది. అందుకే ఆడవాళ్ల జోలికొస్తే తాట వొలుస్తామంటున్నాయి తెలంగాణ షీ టీమ్స్. మహిళలపై దాడులు, వేధింపులు, ఆడపిల్లల పట్ల ఆకతాయిల చేష్టలకు చెక్ పెట్టేందుకు ఏర్పాటు చేసిన షీ టీమ్స్ వ్యవస్థ పటిష్టంగా పనిచేస్తోంది. నమోదైన కేసులే ఇందుకు ఉదాహరణ. మహిళల భద్రతకు పెద్దపీట వేస్తున్న తెలంగాణ ప్రభుత్వం వారి రక్షణ కోసం షీ టీమ్స్‌ని 2018లో ఏర్పాటు చేసింది. అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఆడవాళ్లపై వేధింపులకు పాల్పడే వారిని ఉపేక్షించకుండా వారిపై కేసులు నమోదు చేస్తోంది ఈ మహిళ రక్షణ వ్యవస్థ. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 331 టీమ్స్ పనిచేస్తున్నాయి. షీ టీమ్స్ స్టార్ట్ అయిన కొత్తలో దాదాపు 5వేలకు పైగా కేసులు వచ్చేవి..కానీ రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడంతో వీటి సంఖ్య క్రమంగా తగ్గుతూ వచ్చింది. గతంలో మైనర్లు క్రైమ్‌లో ఇన్వాల్వ్ అయ్యేవారు. షీ టీమ్స్ ఇలాంటి కేసుల్లో పేరెంట్స్‌కి కౌన్సిలింగ్ ఇవ్వడంతో సత్ఫలితాలు కనిపిస్తున్నాయి. ఫిర్యాదులు వచ్చిందే తడవు... ఆకతాయిలు, పోకిరీలను అరెస్ట్ చేసింది షీ టీమ్స్ వ్యవస్థ. ఇందులో ఎక్కువగా 25 సంవత్సరాల వయస్సున్న యువకులు మాత్రమే ఇలాంటి పనులు చేస్తున్నట్లుగా తెలంగాణ విమెన్స్ సేఫ్టీ వింగ్ ప్రకటించింది. ఎవరైనా వేధిస్తే గతంలో పోలీస్ కంప్లైంట్ ఇవ్వడానికి మహిళలు ముందుకొచ్చే వాళ్లు కాదని,కాని ఆన్‌లైన్‌లో, వెబ్ సైట్ ద్వారా అవగాహన కల్పించడంతో ఫిర్యాదులు చేయడానికి ధైర్యంగా ముందు కొస్తున్నారు. ఇప్పుడు ఎక్కువగా సైబర్ క్రైమ్ ఫ్రాడ్ సోషల్ మీడియా వేదికగా జరుగుతున్నాయి. కాబట్టి ప్రతి ఒక్కరు కూడా జాగ్రత్తగా ఉండాలని ఏదైనా సమస్య వస్తే వెంటనే మా వాట్సాప్ నెంబర్ కి మెసేజ్ చేయండి... ఇప్పుడు మహిళలకు అండగా ఉంటుందని భరోసా ఇస్తున్నారు.

# మరింత ప్రోత్సాం అవసరం

న్యూఢిల్లీ, భారత్ లాంటి విశాలమైన దేశంలో సవాళ్లు ఉన్నప్పటికీ, గ్రామాల స్థాయిలో క్రీడలకు సంబంధించి మౌలిక సదుపాయాలు మెరుగుపడితే మహిళా అథ్లెట్లు మరింత మంది ముందు కొచ్చే అవకాశం ఉంటుంది. మెరుగైన శిక్షణ, పోషకాహారం లాంటి కారణాలతో ఇప్పటికీ దేశంలో క్రీడలు పట్టణ ప్రాంతాలకే పరిమితం అవుతున్నాయని చాలామంది నిపుణులు అభిప్రాయపడుతున్నారు. చెస్‌కు భారత్‌లో ఉండాల్సినంత ఆదరణ లేదని మహిళా చెస్ క్రీడాకారులు అభిప్రాయపడుతున్నారు. కామన్వెల్త్ గేమ్స్ తర్వాత దేశంలో క్రీడలకు సంబంధించి మౌలిక సదుపాయాలు చాలా మెరుగయ్యాయి.

అయిన ప్పటికీ, అంతర్జాతీయ ప్రమాణాలతో పోల్చితే ఇంకా చాలా మెరుగవ్వాల్సి ఉంది. ఇప్పటికీ దేశంలో క్రికెట్‌దే ఆధిపత్యం. అయితే, క్రీడా అభిమానులు, మీడియా పురుషుల క్రికెట్ జట్టుకు ఇచ్చినంత ప్రాధాన్యత, మహిళల జట్టుకు ఇవ్వడంలేదు. క్రికెటర్లకు వచ్చినంత గుర్తింపు ప్రపంచ, ఏషియన్, కామన్వెల్త్ ఛాంపియన్లకు రావడంలేదు. ఖేలో ఇండియా గేమ్స్‌లో బాలికలు పతకాలు సాధిస్తున్నారు. షూటింగ్‌లో పలు అంతర్జాతీయ పతకాలు సాధించిన 17 ఏళ్ల రామ్ కిషన్ భాకెర్ తమకు పెద్దగా ప్రచారం రావడం లేదని అంటోంది. మాలావత్ పూర్ణ లాంటి వారెందరో పర్వతారోహణలో రాణించారు. దేశానికిపేరు తెచ్చారు. ఇలాంటి వారిని ప్రోత్సహించాలి. కొన్ని చిన్న గ్రామాల్లో ఆటల గురించి ఏమాత్రం అవగాహన ఉండదు. పోటీల గురించి కొంతమంది గ్రామీణులకు తెలియదు. కానీ, కాస్త దృష్టి పెడితే ఆ ఊళ్లలోనే మెరుగైన ఆటగాళ్లు దొరుకుతారు. మహిళలు ధైర్యంగా ముందడుగు వేయాలి. అబ్బాయిల్లాగే తాము కూడా క్రీడల్లో రాణించగలమని పోరాడాలి. సాంస్కృతిక, సంప్రదాయ అవరోధాల ను అధిగమించాలి. మహిళలు స్వయం శక్తి దిశగా ఎదిగేలా పథకాలను కేంద్రం తీసుకుని రావాలి. అన్నిరంగాల్లో విజయాలు సాధిస్తున్న మహిళలు ప్రోత్సహిస్తే మరింతగా రాణించగలరు. సానియా మీర్జా, సైనా నెహ్వాల్, పివి సింధు,సాక్షి, మాలావత్ పూర్ణా ఇలా చెప్పుకుంటూ పోతే ఎందరో మనదేశంలో తమ పిల్లలు అడపిల్లలని చూడడం లేదు. వారిని వెన్నుతట్టి ప్రోత్సహించేందుకు వెనకాడడం లేదు. ఎందరో ఆడపిల్లల తల్లిదండ్రుల తమ పిల్లలను అతి కష్టం మీద చదివిస్తున్నారు. వారికి వెన్నంటి నిలిచి ప్రోత్సహిస్తున్నారు. ఇలాంటి వారికి కేంద్రం ప్రోత్సాహకాలు ప్రకటించాలి. ఫీజులు, విద్యా రుణాలు,క్రీడాంశాల్లో రాయితీలు ఇవ్వాలి. ఇలాంటి తల్లిదండ్రులను ప్రోత్సహించేందుకు సింధు విజయాన్ని ఓ స్ఫూర్తిగా తీసుకోవాలి. అప్పుడే ప్రధాని మోడీ ఇచ్చిన బేటీ పడావోకు అర్థం ఉంటుంది. సింధు ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు పుల్లెల గోపీచంద్ స్ఫూర్తి పొందిన సింధు ఇంటి పక్కన చిన్నారులతో బ్యాడ్మింటన్ ఆడడం మొదలు పెట్టింది. ఆమె ఆసక్తిని గమనించిన తల్లిదండ్రులు దగ్గర్లోని రైల్వే శిక్షకుడి వద్ద చేర్పించారు.

# ఏపీ తరహాలో జాబ్స్ ఇవ్వాలి .. 2008 డీఎస్సీ అభ్యర్థుల డిమాండ్



హైదరాబాద్, గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు 2008 డీఎస్సీ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇచ్చే అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం సానుకూల నిర్ణయంతోనే ఉన్నప్పటికీ ఉద్యోగాల అంశం మాత్రం కాస్త ఆలస్యమయ్యేట్లు కనబడుతోంది. హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా 2008 డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలని ఇటీవల సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రికి ప్రభుత్వ సలహాదారులు హర్కర వేనుగోపాల్ రావు లేఖ రాశారు. ఈ క్రమంలోనే వీరికి ఉద్యోగాలిచ్చే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం కసరత్తులు చేస్తున్నట్లు సమాచారం. 2008లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 6వ తేదీన 35 వేల పోస్టులలో మెగా డీఎస్సీని ప్రకటించింది. ఎస్జీటీ– పోస్టులను కామన్ మెరిట్ ప్రకారం భర్తీ చేస్తామని, బీఈడీ, డీఈడీ అభ్యర్థులు అర్హులని ప్రకటించింది.

**ఆ జీవోతో తీవ్ర నష్టం..**

సుమారు 50 రోజుల తర్వాత ఎస్జీటీ– పోస్టుల్లో 30 శాతం డీఈడీ అభ్యర్థులకు కేటాయిస్తూ 2009 జనవరి 29వ తేదీన జీవో నంబర్ 28ను తీసుకొచ్చింది. దీంతో బీఈడీ అభ్యర్థులు కోర్టుకు వెళ్లగా కామన్ మెరిట్ ప్రకారం భర్తీ చేయాలని కోర్టు అప్పట్లో తీర్పు ఇచ్చింది. ప్రభుత్వం నియమించిన కేబినెట్ సబ్ కమిటీ– కూడా కామన్ మెరిట్ ప్రకారం భర్తీ చేయాలని సూచించింది. దీంతో నోటిఫికేషన్ ప్రకారమే ఉద్యోగాలను భర్తీ చేయాలని ప్రభుత్వం 2010 జూన్ 21న జీవో 27ను విడుదల చేసింది. దీని ప్రకారం అధికారులు నియామక కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభించారు. జిల్లాల వారీగా కామన్ మెరిట్ ప్రకారం ఎంపి–కై–న అభ్యర్థుల జాబితాను అధికారులు ప్రకటించారు.

**ట్రిబ్యునల్‌కు వెళ్లిన డీఈడీ అభ్యర్థులు**

దీంతో డీఈడీ అభ్యర్థులు పరిపాలన ట్రిబ్యునల్‌ను ఆశ్రయించగా.. జూన్ 28న కౌన్సిలింగ్‌పై స్టే విధించింది. జీవో 28 ప్రకారం 30 శాతం కోటా కల్పిస్తూ కౌన్సిలింగ్ నిర్వహించాలని ట్రిబ్యునల్ ఆదేశించింది. దీంతో అధికారులు కౌన్సిలింగ్ నిలిపివేశారు. ఆ తర్వాత 30 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కొత్త మెరిట్ లిస్టు విడుదల చేసి 2010లో ఉద్యోగాలు ఇచ్చారు. దీంతో మంచి మార్కులు సాధించినా.. ఉద్యోగం రాక ఉమ్మడి రాష్ట్రంలో దాదాపు 3500 మంది బీఈడి అభ్యర్థులు నష్టపోయామంటున్నారు. తమ కలలు కుప్పకూలిపోయాయని ఆవేదన చెందుతున్నారు.

**15 ఏండ్లుగా ఎడతెగని పోరాటం..**

ఇందులో తెలంగాణ అభ్యర్థులు 1200 మంది వరకు ఉన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు 15 ఏళ్లుగా తమకు న్యాయం చేయాలని వారు ప్రభుత్వం చుట్టూ.. కోర్టుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ధర్నాలు, రాస్తా రోకోలు, నిరాహార దీక్షలు.. ఇలా అన్ని ప్రయత్నాలు చేశారు. తమకు ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలని డీఎస్సీ 2008 బాధిత అభ్యర్థులు ఇటీవల తమ సమస్యను ప్రజాభవన్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. 2008 డీఎస్సీలో నష్టపోయిన మెరిట్ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వాలని గత నెల 8న రాష్ట్ర హైకోర్టు ప్రభుత్వానికి సూచించిందని 2008 డీఎస్సీ అభ్యర్థుల సంఘం నాయకులు ఉమామహేశ్వర్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోపే 30వేల ఉద్యోగ నియామక పత్రాలు అందజేసి నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపిన కాంగ్రెస్ ప్రభుత్వం%ా% తమ 15 ఏళ్ల కన్నీళ్లుతుడవాలని కోరుతున్నారు.

**ఏపీలో ఇలా..**

ఏపీలో దాదాపు రెండున్నర సంవత్సరాల క్రితమే డీఎస్సీ 2008 బాధితులకు మినిమం టైమ్ స్కేల్ ప్రాతిపదికన కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఒకే నోటిఫికేషన్‌లో బాధితులు ఒక రాష్ట్రంలో ఉద్యోగాల్లో ఉండడం, మరోక రాష్ట్రంలో న్యాయం కోసం ఎదురుచూడడం సరికాదని గతంలో రాష్ట్ర హైకోర్టు వ్యాఖ్యానించింది. డీఎస్సీ 2008 బాధితుల పట్ల సానుకూల నిర్ణయం తీసుకోవాలని సూచించింది. ఖాళీల్లో వారిని భర్తీ చేయండి లేదా.. నష్టపోయిన బీఎడ్ అభ్యర్థులకు ఏపీలో మాదిరిగా కనీసం కాంట్రాక్ట్ పద్ధతిలో అయినా ఉద్యోగాలు ఇవ్వండంటూ గత నెలలో ఆదేశించింది. ఈక్రమంలోనే కోర్టు ఆదేశాలకు అనుగుణంగా వారికి ఉద్యోగాలిచ్చే అంశాన్ని పరిశీలిస్తోంది.

# 36 మందితో కాంగ్రెస్ తొలి జాబితా విడుదల

న్యూఢిల్లీ,లోక్‌సభ అభ్యర్థుల తొలి జాబితాను కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. దేశ వ్యాప్తంగా 36 మందితో కూడిన జాబితా విడుదలైంది. రాహుల్ గాంధీ ప్రస్తుతం తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కేరళలోని వయనాడ్ నుంచి మరోమారు పోటీ చేస్తారు. తొలిజాబితాలో ఆయన పేరును ప్రకటించారు. అలాగే తిరువనంతపురం నుంచి శశిథరూర్ మరోమారు పోటీ చేయనున్నారు. ఇకపోతే ఛత్తీస్‌ఘడ్ మాజీ సిఎం భూపేశభగేల్ ఎంపిగా పోటీచేయబోతున్నారు. తాజా జాబితాలో కర్నాటక, కేరళలోనే అత్యధిక స్థానాలను ప్రకటించారు. ఇకపోతే తెలంగాణలో మొత్తం 17 పార్లమెంట్ స్థానాలకు గానూ తొలి జాబితాలో కేవలం నాలుగు స్థానాలకు మాత్రమే అభ్యర్థులను కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించింది. మహబూబ్‌నగర్ ఎంపీ స్థానం నుంచి చల్లా వంశీచంద్ రెడ్డి పోటీ చేస్తారని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. కానీ ఈ స్థానాన్ని ప్రకటించకుండా కాంగ్రెస్ అధిష్టానం నలుగురి జాబితా ప్రకటించింది. .జహీరాబాద్ నుంచి సురేష్ షెట్కార్, నల్లగొండ నుంచి కుందూరు రఘువీర్, మహబూబాబాద్ నుంచి బలరాం నాయక్, చేవెళ్ల నుంచి సునీత మహేందర్ రెడ్డి పేర్లు జాబితాలో చోటుచేసుకున్నాయి.లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ స్పీడ్ పెంచింది. 36 మంది అభ్యర్థులతో తొలి జాబితాను విడుదల చేసింది. కర్ణాటక, కేరళ, హరియాణ, త్రిపుర, సిక్కిం, మేఘాలయ, మణిపుర్ రాష్ట్రాల్లో అభ్యర్థులను ప్రకటించింది. మహబూబ్‌నగర్ నుంచి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీ చంద్‌రెడ్డిని పార్టీ అభ్యర్థిగా ముఖ్యమంత్రి, టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ఇటీవల ప్రకటించినప్పటికీ, అనివార్య కారణాల వల్ల ఆ నిర్ణయాన్ని తాత్కాలికంగా నిలిపివేశారు. లోక్‌సభ ఎన్నికలకు గడువు సమీపిస్తున్న తరుణంలో ఏఐసీసీ అభ్యర్థుల జాబితాపై కసరత్తు ముమ్మరం చేసింది. ఢిల్లీలో టీపీసీసీ నేతలతో కాంగ్రెస్ సీఈసీ సమావేశం అయ్యింది. రాహుల్ గాంధీ కేరళ వాయనాడ్ నుంచి పోటీ చేస్తారని ఏఐసీసీ స్పష్టం చేసింది. ఇక మార్పు చేర్పులు పూర్తి అయ్యాక, తుది జాబితాను ప్రకటిస్తామని పార్టీ వర్గాలు వెల్లడించాయి. తెలంగాణ నుంచి 7 స్థానాలకు అభ్యర్థులు ఖరారు అయ్యినట్లు సమాచారం వచ్చినా ఎందుకనో నాలుగుసీట్లను మాత్రమే ప్రకటించారు. చేవెళ్ల నుంచి మాజీమంత్రి పి.మహేందర్ రెడ్డి భార్య సునీతా మహేందర్ రెడ్డి పేరును ప్రకటించారు. వీరిద్దరూ ఇటీవలే కాంగ్రెస్‌లో చేరారు. ఆమె జడ్పీ ఛైర్‌పర్సన్‌గా కొనసాగుతున్నారు. గురువారం ఢిల్లీ ఏఐసీసీ కార్యాలయంలో ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, జై రాం రమేష్ ఆధ్వర్యంలో తెలంగాణ కాంగ్రెస్ నేతలతో కాంగ్రెస్ సీఈసీ సమావేశం జరిగింది. కాంగ్రెస్ ఎలక్షన్ కమిటీ భేటీకి తెలంగాణ నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి హాజరయ్యారు. సమావేశంలో తెలంగాణ నుంచి పోటీ చేసే లోక్‌సభ అభ్యర్థుల ఎంపికపై చర్చించారు. నియోజకవర్గాల వారీ బలాబలాలు, సామాజిక సమీకరణల ప్రకారం అభ్యర్థుల ఎంపికపై చర్చలు జరిపారు. పదిమంది పేర్లతో తొలి జాబితా విడుదల అవుతుందని ప్రచారం జరిగింది. తెలంగాణలో 17 లోక్‌సభ నియోజకవర్గాలున్నాయి. మహబూబ్‌నగర్ నుంచి వంశీచందర్ రెడ్డి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తారని ఇటీవలే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభలో ప్రకటించారు. దీంతో మిగతా 16 స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితా వెలువడాల్సి ఉంది. కాగా, సికింద్రాబాద్, పెద్దపల్లి, నల్గొండ, మహబూబ్‌నగర్, మహబూబాబాద్, చేవెళ్ల, మల్కాజిగిరి స్థానాలపై ఏకాభిప్రాయం కుదిరినట్లు సమాచారం.కేరళ– తెలంగాణ లోక్‌సభ అభ్యర్థుల జాబితా ఖరారు చేసేందుకు నిర్వహించిన కాంగ్రెస్ సీఈసీ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. కేరళ వయనాడ్ నుంచి రాహుల్ పోటీ చేస్తారని ఏఐసీసీ ప్రకటించింది. 2019 ఎన్నికల్లో రాహుల్ వయనాడ్‌తో పాటు అమేథీలో కూడా పోటీ చేశారు. అమేథీ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి స్మృతీ ఇరానీ రాహుల్ గాంధీని ఓడించారు. అమేథీలో ఓడినా వాయనాడ్‌లో మాత్రం ఘన విజయం సాధించారు. అయితే ఈసారి వాయనాడ్‌లో ఇండియా కూటమి మిత్రపక్షం సీపీఐ ఇప్పటికే అభ్యర్థిని ప్రకటించిందని, సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా సతీమణి అనీ రాజాను అభ్యర్థిగా ప్రకటించారని ప్రచారం జరిగింది. దీంతో రాహుల్‌ను తెలంగాణ నుంచి కాంగ్రెస్ కంచుకోటగా ఉన్న ఖమ్మం నియోజకవర్గం నుంచి పోటీ చేయించేందుకు తెలంగాణ పీసీసీ ప్రయత్నించింది. అయితే ఈ ఊహాగానాలకు చెక్ పెడుతూ రాహుల్ వయనాడ్ నుంచే పోటీ చేస్తారని ఏఐసీసీ స్పష్టం చేసింది. కాంగ్రెస్ తొలి జాబితాలో తిరువనంతపురం నుంచి శశి థరూర్, ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్ పేర్లు కూడా చేరాయి. ఈ ఇద్దరు అనుభవజ్ఞుల పేర్లను కూడా మొదటి జాబితాలో చేర్చడం విశేషం. బీజేపీ ఇప్పటికే 9 మంది అభ్యర్థులను ప్రకటించి ప్రచారం కూడా ముమ్మరంగా చేస్తోంది. ఈ తరుణంలో ఏఐసీసీ కేవలం నలుగురి పేర్లతో తొలి జాబితా విడుదల చేయడం గమనార్హం.

# నిరుద్యోగులకు ప్రభుత్వం శుభవార్త



హైదరాబాద్,తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగులకు రేవంత్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇకపై ప్రభుత్వ ఉద్యోగాల కోసం నిరుద్యోగులు ఏళ్లకు ఏళ్లు ఎదురుచూడాల్సిన అవసరం లేకుండా ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేయనున్నారు. ఉద్యోగాల భర్తీకి యూపీఎస్సీ తరహాలో నిర్ణీత కాలవ్యవధి తో ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయనుంది. ఇకపై ఏటా జనవరి 1వ తేదీన టీఎస్‌పీఎస్సీ, గురుకుల, పోలీసు, వైద్య నియామక బోర్డుల ఆధ్వర్యంలో జాబ్ క్యాలెండర్లు ప్రకటించాలని ప్రభుత్వం భావిస్తోంది. టీఎస్పీయస్సీ గ్రూప్–1, 2, 3, 4లతో పాటు అన్ని ప్రభుత్వ విభాగాల్లో ఉద్యోగాల ఖాళీల వివరాలను ప్రకటనలు వెలువరించడం వల్ల నిరుద్యోగులు ప్రణాళికాబద్ధంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేం దుకు అవకాశం ఉంటుంది. ప్రస్తుతం టీఎస్‌పీఎస్సీ ఆధ్వర్యంలో ప్రామాణిక రాష్ట్రస్థాయి ముసాయిదా జాబ్ క్యాలెండర్‌ను సిద్ధం చేస్తున్నారు.

దీన్ని త్వరలోనే ప్రభుత్వ అనుమతి కోసం పంపించనుంది. ప్రభుత్వం అనుమతి వచ్చిన వెంటనే.. ఈ ఏడాది నుంచే జాబ్ క్యాలెండర్ అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. యూపీఎస్సీ, ఎస్ఎస్‌సీ, కేరళ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తరహాలో ఏటా తెలంగాణలో కూడా రాష్ట్ర జాబ్ క్యాలెండర్ విధానాన్ని అమల్లోకి తీసుకువస్తామని కొత్త ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించింది. ముందుగా ప్రకటించిన ప్రకారంగా ఆయా విభాగాల్లోని రాష్ట్రస్థాయి ఉద్యోగాలకు ప్రామాణిక జాబ్ క్యాలెండర్ సిద్ధం చేయాలని టీఎస్‌పీఎస్సీ నిర్ణయించింది. జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన తరువాత ఏ నెలలో ఏ నోటిఫికేషన్ ఇస్తారు. ఏయే నెలల్లో పరీక్షలు జరుగుతాయి.నియామక ప్రక్రియ ఎప్పుడు పూర్తవుతుందనే విషయాలను అందులో స్పష్టంగా తెలియజేస్తారు. జాబ్ క్యాలెండర్‌లో ఇచ్చిన తేదీల మేరకు ఆయా గడువు తేదీల్లోగా నియామకాలు పూర్తవుతాయి. దీనిపై ప్రభుత్వ విభాగాధి పతుల సలహాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తీసుకుంటోంది. సర్వీసు నిబంధనలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయడంతోపాటు, ఖాళీల గుర్తింపు, ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకోవడంలో ఎదురయ్యే ఇబ్బందులు వంటి తదితర అంశాలను తెలుసుకుంటోంది. జాబ్ క్యాలెండర్ అమల్లోకి వస్తే.. టీఎస్‌పీఎస్సీ, పోలీసు, గురుకుల, వైద్యఆరోగ్య నియామక బోర్డుల నుంచి యేటా ఉద్యోగ ప్రకటనలు వెలువడే అవకాశం ఉంది.

# ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు అన్యాయం



హైదరాబాద్, ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు అన్యాయం జరుగుతోందని జీవో 3 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ.. ఇందిరా పార్క్ వద్ద భారత్ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో భారత్ జాగృతి శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చాక మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు పోలీస్ శాఖలో కల్పిస్తున్నామన్నారు. ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, జీవో 3 తీసుకొచ్చి ఉద్యోగాల్లో మహిళలకు అన్యాయం చేస్తోందని విమర్శించారు. జీవో 3 వల్ల మహిళలకు కేవలం 12 శాతం మాత్రమే ఉద్యోగాలు వస్తాయని, మహిళలకు అన్యాయం జరిగే ఈ జీవోపై అవసరం అయితే సుప్రీం కోర్టుకైన వెళ్ళాలని కవిత పిలుపుపిచ్చారు. మహిళా వ్యతిరేక ప్రభుత్వంగా రేవంత్ రెడ్డి సర్కార్ మారుతోందన్నారు. పీజీటీ, జెఎల్ పోస్టుల్లో కూడా అన్యాయం జరుగుతోందన్నారు. ప్రజలను కలవటం లేదని కేసీఆర్‌ను విమర్శించిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎందుకు ప్రజలకు కనడపడం లేదని ప్రశ్నించారు. ఆయన ఢిల్లీ నేతలనే కలుస్తారని.. ఇక్కడ ప్రజలను కలవరని తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సం రోజు ధర్నా చేయాల్సి రావడం సిగ్గుచేటని ఎమ్మెల్సీ కవిత అన్నారు. సంతోషంగా సంబురాలు చేసుకునే ఉమెన్స్ డే రోజున ఆడబిడ్డల ఉద్యోగాలకై ధర్నాలు చేసే దౌర్భాగ్యపు స్థితిని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని విమర్శించారు. బాబా సాహెబ్ అంబేద్కర్ మహిళలకు అనేక హక్కులు కల్పించారని చెప్పారు. తెలంగాణ వచ్చిన తర్వాత 33 శాతం రిజర్వేన్‌ను పెంచుకున్నా మన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు లక్షకుపైగా ఉద్యోగాలు కల్పించుకున్నామని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగాల విషయంలో మాట తప్పిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.గతంలో వ్యక్తిగతంగా చనిపోయిన ఆడబిడ్డలను అడ్డుపెట్టుకుని రేవంత్ రెడ్డి రాజకీయం చేశాడని విమర్శించారు. ఓటుకు నోటు కేసులో దొరికిన వ్యక్తి మహిళల ఉద్యోగాల విషయంలో కోత విధించారన్నారు. వికలాంగులు, మహిళలకు తోడు ఉండకుండా ఎవరికి తోడు ఉంటున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. మహిళలను కాస్త ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టిస్తారని చెప్పారు. ఆడబిడ్డలకు అన్యాయం జరిగే ఏ ఒక్క కార్యక్రమం బీఆర్ఎస్ చేయలేదని వెల్లడించారు. అదే కాంగ్రెస్ ప్రభుత్వం ఆడపిల్లలకు వ్యతిరేకంగా జీవో 3 తెచ్చిందని విమర్శించారు. ఈ జీవో వల్ల ఉద్యోగాల్లో అమ్మాయిలకు అన్యాయం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వం వెంటనే ఈ జీవోను రద్దుచేసి, హైకోర్టులు పిటిషన్ వేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా వ్యతిరేక విధానాలతో ముందుకువెళ్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజలకు వ్యతిరేకంగా ఏ నిర్ణయం తీసుకున్నా నిలదీస్తామని స్పష్టం చేశారు. జీవో 3 వల్ల గురుకులాల్లో మహిళలకు 12 శాతం ఉద్యోగాలే వచ్చాయన్నారు. తనకే అన్ని చట్టాలు తెలుసున్నట్టు సీఎం రేవంత్ వ్యవహరిస్తారని చెప్పారు. మహిళలకు 33 శాతం ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట రాజీవ్ గాంధీ విగ్రహం పెడుతున్నారని విమర్శించారు.

# చిలకలూరిపేట సభకు టిడిపి కసరత్తు

విజయవాడ,అసెంబ్లీ ఎన్నికలపై టీడీపీ–జనసేన కూటమి స్పీడ్ పెంచింది. ఎన్నికల ప్రచారాన్ని మరింత హోరెత్తించేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే రా.. కదలి.. రా పేరుతో టీడీపీ అధినేత చంద్రబాబు భారీ బహిరంగ సభలు నిర్వహిస్తుండగా.. మరోవైపు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శంఖారావం పేరుతో సభలు నిర్వహిస్తున్నారు. ఇక చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి నిజం గెలవాలి పేరుతో రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తూ సభలు నిర్వహిస్తున్నారు. ఈ సభలకు టీడీపీతో పాటు జనసేన నేతల, కార్యకర్తలు కూడా హాజరవుతున్నారు. ఇక టీడీపీ–జనసేన కలిసి ఉమ్మడి బహిరంగ సభలు కూడా నిర్వహిస్తున్నాయి. ఇటీవల తాడేపల్లిగూడెంలో జెండా పేరుతో టీడీపీ–జనసేన కలిసి భారీ బహిరంగ సభ నిర్వహించాయి. ఈ సభలో చంద్రబాబుతో పాటు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా పాల్గొన్నారు. అలాగే మంగళగిరిలో ఇటీవల జయహో బీసీ పేరుతో బహిరంగ సభ నిర్వహించగా.. ఈ సభలో చంద్రబాబు, పవన్ కలిసి బీసీ డిక్లరేషన్ ప్రకటించారు. అయితే చంద్రబాబు, పవన్ కలిసి మరిన్ని బహిరంగ సభలకు ఎ÷–లాన్ చేస్తున్నారు. అందులో భాగంగా ఈ నెల 17వ తేదీన చిలకలూరిపేటలో భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సభలో ఉమ్మడి మేనిఫెస్టోను ప్రకటించనున్నారు. అలాగే పలు కీలక ప్రకటనలు కూడా చేయనున్నారు .దీంతో ఈ సభకు భారీగా జనసమీకరణ చేయాలని టీడీపీ, జనసేన భావిస్తున్నాయి. ఈ క్రమంలో సభలకు జనాలను తరలించేందుకు అ÷–దదె బస్సులు ఇవ్వాల్సిందిగా ఏపీఎస్‌ఆర్టీసీకి ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఇవాళ లేఖ రాశారు. చిలకలూరిపేటలో తలపెట్టిన టీడీపీ, జనసేన ఉమ్మడి సభకు బస్సులు ఇవ్వాలని ఆర్టీసీ ఎండీకి రాసిన లేఖలో పేర్కొన్నారు. అధికార వైసీపీ సభలకే ఆర్టీసీ బస్సులను ఇస్తున్నారని, ప్రతిపక్షాల సభలకు ఎందుకు ఇవ్వడం లేదని ఇందులో ప్రశ్నించారు. ప్రతిపక్షాల పట్ల విపక్షపూరితంగా వ్యవహరిస్తే న్యాయపోరాటానికి సిద్ధమని హెచ్చరించారు. ఈ సభకు లక్షలాదిగా స్వచ్ఛంధంగా ప్రజలు తరలివస్తారని, వాళ్లు తిరిగి ఇంటికి వెళ్లాలంటే రవాణా సౌకర్యం అత్యవసరమని అన్నారు. గతంలో అనేకసార్లు టీడీపీ సభలకు అద్దె బస్సులు కావాలని కోరినా ఇవ్వలేదని, వైసీపీ సభల కోసం మాత్రం కేటాయించారని తెలిపారు. అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య వ్యవస్థలో తగదన్నారు. బస్సులు అ÷–దదెకు ఇవ్వకపోతే ఎన్నికల సంఘాన్ని లేఖ రాస్తామని అచ్చెన్నాయుడు తెలిపారు. తమ సభలకు బస్సులు కేటాయించకపోతే ఆర్టీసీ ఎండీ భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకుంటారని అచ్చెన్నాయుడు వార్నింగ్ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వంలో తప్పు చేసిన ఇతర అధికారుల మాదిరిగానే ఆయన మూల్యం చెల్లించుకుంటారని అన్నారు. అందరినీ సమానంగా చూడాలని తాము కోరుతున్నామన్నారు. బస్సులు ఇవ్వకపోతే న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు. కాగా గురువారం మంగళగిరిలోని టీడీపీ కార్యాలయానికి నాదెండ్ల మనోహర్ వచ్చారు. టీడీపీ, జనసేన ఉమ్మడి సభ నిర్వహణపై అచ్చెన్నాయుడితో చర్చించారు. అనంతరం ఇరువురు కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.

# ఆ ముగ్గురిలో ఎవరికి వేసినా బిజెపికి వేసినట్లే



అమరావతి,జగన్,చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఈ మూడు పార్టీలకు ఎవరు ఓటు వేసినా బీజేపీకి వేసినట్టేనని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి బీజేపీ, పాలక, ప్రతిపక్షం చేసిన మోసాలను వివరించాలని సూచించారు. వీరి కారణంగానే ఎపి మోసపోయిందని, ప్రత్యేకహోదాను కోల్పోయిందని అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆమె అమరావతిలో మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఏపీకి ప్రత్యేక హోదా కోసం ఉద్యమించాలని నిర్ణయించిందని, ప్రత్యేక హోదా ఉద్యమం బుజాన వేసుకున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, గొర్రెల్లాగా ఉండొద్దని సింహాల్లా బయటకు రావాలని పిలుపిచ్చారు. టీడీపీ అధినేత చంద్రబాబు, సీఎం జగన్‌ను నమ్ముకుని పదేళ్లుగా గొర్రెల్లాగా ఉన్నామని, ఇక నుంచి అయినా సింహాల్లాగా గర్జించాలని సూచించారు. ప్రత్యేక హోదా కోసం మనం సింహాల్లా పోరాడి సాధించుకోవాలని.. అవసరమైతే లాక్కోవాలని షర్మిల అన్నారు. ఏపీ రాష్ట్రానికి నరేంద్రమోదీ ఏం చేశారని పవన్ కల్యాణ్.. ప్రధాని మోదీ అంటే గౌరవం అని అంటున్నారని, మోదీ డీఫాల్టర్ కాదా? ఇచ్చిన హామీలు ఒక్కటైనా అమలు చేశారా? అని ప్రశ్నించారు. ప్రత్యేక హోదా లేదని.. పోలవరం.. విభజన హామీలు అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రి వైఎస్ హయంలో 54 ప్రాజెక్టులు ప్రారంభించారని.. ఇప్పుడు అధికారంలో ఉన్న జగన్ ప్రాజెక్టులను నీరుగార్చారని విమర్శించారు. ఇచ్చిన మాటను జగన్ మడత పెట్టారని.. ఆయన వైఎస్ వారసుడా? అంటూ ఎద్దేవా చేశారు. ఏపీకి ప్రత్యేక హోదా కోసం పోరాడేవాళ్లు లేరు కాబట్టే తాను ఏపీ ప్రజల కోసం వచ్చానని షర్మిల అన్నారు. రాష్ట్రంలో యువత ఉద్యోగాలు లేక ఆత్మహత్య లు చేసుకుంటున్నారని, ప్రత్యేక హోదా సాధించులోలేకపోతే ఏపీకి భవిష్యత్తు లేదంటూ భావోద్వేగానికి గురయ్యారు. బీజేపీ, పాలక, ప్రతిపక్షం మోసం చూస్తుంటే తనకే బాధగా ఉందన్నారు. ప్రత్యేక హాళదా కోసం కాంగ్రెస్ పార్టీగా డిక్లరేషన్ ఇచ్చామన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతోనే సాధ్యమని వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు.

**మూడుకాళ్ల కుర్చీ కూటమి**

విజయవాడ,వచ్చే ఎన్నికల్లో టీడీపీ – జనసేన – బీజేపీ పొత్తు ఖరారైన నేపథ్యంలో వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి ట్విట్టర్ వేదికగా తనదైన రీతిలో విమర్శలు గుప్పించారు. 2014 – 19 మధ్య కాలంలో రాష్ట్రానికి చేసిన మోసం, అబద్దాలు, అమలు చేయని వాగ్దాలన్నింటికీ భిన్నంగా ఈ కూటమి ఎలా ఉంటుంది.? అంటూ ప్రశ్నించారు. ఇది మరో ప్యాకేజీతో ఏర్పడిన పొత్తు అని మండిపడిన ఆయన.. మూడు కాళ్ల కూటమి కుర్చీ కూలిపోతుందంటూ జోస్యం చెప్పారు. 'ఏపీలో సుస్థిర ప్రభుత్వం కోసం వైసీపీకే ఓటు వెయ్యాలి.' అంటూ

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com